నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా

నవతెలంగాణ-వరంగల్

నేడు(సోమవారం) జీడబ్ల్యూఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా ప్రకటనలో తెలిపారు. అధికారులు, సిబ్బంది ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉన్నందున రద్దు చేస్తున్నట్లు, ఇట్టి విషయాన్ని గమనించి నగర ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు జీడబ్ల్యూఎంసి కార్యాలయానికి రాకూడదని ఆయన కోరారు.

ఆర్ఎంపీ డాక్టర్ల ఎల్కతుర్తి మండల అధ్యక్షుడిగా శ్రీ వర్ధన్



నవతెలంగాణ-డెస్క్

ఎల్కతుర్తి మండలంలోని 33 మంది ఆర్ఎంపీ డాక్టర్లు ఆదివారం సమావేశం నిర్వహించుకుని మండల అధ్యక్షునిగా ఆడేపు శ్రీ వర్ధన్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శిగా సాతూరి ప్రభాకర్, ఉపాధ్యక్షులుగా సదానందం, కోశాధికారిగా తిరుపతి, జాయింట్ సెక్రటరీగా సదానందం, శ్రీనివాస్ లను ఎన్నుకున్నట్లు తెలిపారు. శ్రీ వర్ధన్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. ఆర్ఎంపీ డాక్టర్ల సమస్యలపై సాధ్యమైనంత మేర కృషి చేస్తానన్నారు.

నేడు జనగామకు సీఎం కేసీఆర్ రాక..





గులాబీ కండువా కప్పుకోనున్న పొన్నాల

నవతెలంగాణ-జనగామ

నేడు జనగామ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభకు రాష్ట్ర ముఖ్య మంత్రి సీఎం కేసీఆర్ రానున్నారు. రాష్ట్ర ఎన్నికల షెడ్యూల్ విడుదలైన వేల బిఆర్ఎస్ పార్టీ ప్రచా రాన్ని ముమ్మరం చేసింది. ప్రచార పర్వానికి శంఖా రావం పూరించారు. అందులో భాగంగానే జనగామ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలుపు కోసం సోమవారం జనగామ జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటు గ్రౌండ్ సిద్దిపేట రోడ్డులో మాజీ చీఫ్ పొన్నాల లక్ష్మయ్య ఈ ప్రజా ఆశీర్వాద సభలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకోనున్నట్లు తెలుస్తుంది. దీనివల్ల మహా సభకు రాష్ట్రంలోని అత్యంత ప్రాధాన్యత నెలకొంది. పొన్నాల లక్ష్మయ్యతో పాటు మరికొంతమంది సీఎం కేసీఆర్ సమక్షంలో పార్టీ కండువను కప్పుకోనున్నట్లు తెలుస్తుంది. అందుకు సంబంధించిన ఏర్పాట్లను మంత్రి హరీష్‌రావు నేతృత్వంలో జిల్లా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పార్టీ అభ్యర్థి పళ్ళ రాజేశ్వర రావు, స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, సీని యర్ నాయకులు జల్లి సిద్ధ య్యలు దగ్గ రుండి చూస్తున్నారు. ఈ ఆశీర్వాద మహాసభకు పెద్ద ఎత్తున జనాలను తరలించేందుకు ఆ పార్టీ నాయకులు మంత్రులు తీవ్ర కృషి చేస్తున్నారు.

ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు, ప్రజా ప్రతినిధులు







పల్లాకు బీఫారం అందజేత



జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డికి పార్టీ బీఫారం అందజేసిన పార్టీ అధినేత, సీఎం కేసీఆర్

నవతెలంగాణ-జనగామ

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
సోమవారం | అక్టోబర్ 16, 2023 | www.navatelangana.com

మేయర్ సుధారాణిని కలిసిన దసరా కమిటీ

నవతెలంగాణ-కాశిబుగ్గ



కాశిబుగ్గ దసరా ఉత్సవ సమితి అధ్యక్షుడు దూపం సంపత్ ఆధ్వర్యంలో కమిటీ ప్రతినిధులు ఆదివారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ మేయర్ గుండు సుధారాణిని కలిశారు. ఈసందర్భంగా చిన్న వడ్డేపల్లి చెరువు వద్ద నిర్వహిస్తున్న బతుకమ్మ, దసరా ఉత్సవాలకు తగిన ఏర్పాట్లు చేయాలని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మేయర్ సుధారాణి మాట్లాడుతూ బతుకమ్మ, దసరా ఉత్సవాలకు కావలసిన వాటర్ సదుపాయం, లైటింగ్, శానిటేషన్ ఏర్పాట్లు చేయిస్తామని హామీ ఇవ్వడమే కాకుండా పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. ఈకార్యక్రమంలో 19వ డివిజన్ కార్పొరేటర్ ఓని స్వర్ణలత భాస్కర్, కన్వీనర్ బయ్య స్వామి, ప్రధాన కార్యదర్శి సముద్రాల పరమేశ్వర్, బాంబుల కుమార్, గోరంటల మనోహర్, గుత్తికొండ నవీన్, ఓం ప్రకాష్ కొలారియా, దుబ్బ శ్రీనివాస్, మార్టిన్ లూథర్, వేముల నాగరాజు, సిద్దోజు శ్రీనివాస్, గణిపాక సుధాకర్, మార్త ఆంజనేయులు, కోట సతీష్, వలపదాస్ గోపి, రామ యాదగిరిలు పాల్గొన్నారు.

తెలంగాణ అస్తిత్వం బతుకమ్మలో వుంది: చల్లా జ్యోతి

నవతెలంగాణ-గీసుకొండ



మండలంలోని కొమ్మాలలో బతుకమ్మ వేడుకల్లో చల్లా జ్యోతి ఆదివారం పాల్గొన్నారు. ఈసందర్భంగా చల్లా జ్యోతి మాట్లాడుతూ బతుకమ్మ సంస్కృతి తెలంగాణ పేరును ప్రపంచానికి చాటి చెప్పిందన్నారు. అన్నివర్గాల ప్రజలు ఐక్యమంతంగా జరుపుకునే పండుగ బతుకమ్మ పండుగని ఆమె అన్నారు, ఈకార్యక్రమంలో జెడ్పీటీసీ పోలీస్ ధర్మారావు, మండల అధ్యక్షుడు రాజుకుమార్, వైస్ ఎంపీపీ రడం శ్రావ్య - భరత్ , మండల యూత్ అధ్యక్షులు సిరీసె శ్రీకాంత్, దళిత బంధు మండల అధ్యక్షుడు కోట ప్రమోద్, బీఆర్ఎస్ మండల నాయకులు పేర్ల శ్రావణ తదితరులు పాల్గొన్నారు.



సేవా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

- కాలేయ బాధితునికి రూ.41 వేలు అందజేత

నవతెలంగాణ-కాశిబుగ్గ

నగరంలోని దేశాయిపేటకు చెందిన సేవ స్వచ్ఛంద సంస్థ ఐదవ వార్షికోత్సవ సందర్భంగా ఆదివారం ఎంజీఎంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సేవా స్వచ్ఛంద సంస్థ ప్రధాన కార్యదర్శి అయిత ఉషా భాస్కర్ మాట్లాడుతూ సంస్థ ఐదవ వార్షికోత్సవ సందర్భంగా ఎంజీఎం రక్తనిధి కేంద్రంలో రక్తదాన శిబిరం మరియు చేయూత కార్యక్రమం ద్వారా కాలేయ వ్యాధితో బాధపడుతున్న చిన్నారి నిహల్ కు రూ.41,000/- ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంజీఎం బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆశాదేవి మాట్లాడుతూ సేవ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకుడు జూపాక రత్న ప్రణయ్, మాస్టర్ మైండ్ స్కూల్ ప్రిన్సిపాల్ మాంకాళి సుగుణాకర్ ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ పాలడుగుల సురేందర్ కమిటీ సభ్యులు కుమ్మరి బాబురాజ్, గండి ఆనందం, దూలం సందీప్అ,ల్లం నాగరాజ రెడ్డి, రాజేందర్, ప్రదీప్, భగత్ ఎంజీఎం సిబ్బంది ప్రసన్న, రాజేష్, శ్రీధర్ పాల్గొన్నారు.

అవినీతి అవకాశవాద రాజకీయాలపై ప్రజలను చైతన్యం చేయాలి



- ఎంసీపీఐ(యూ) జిల్లా సహాయ కార్యదర్శి నర్రా ప్రతాప్

నవతెలంగాణ-మట్టెవాడ

నీతి నిజాయితీతో ఓటర్లను ప్రలోభ పెట్టకుండా సామాజిక న్యాయ సాధనకై సమగ్ర అభివృద్ధికై నిలబడే ఏకైక పార్టీ ఎంసీపీఐ(యు) మాత్రమేనని ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ అన్నారు. ఎంసీపీఐ(యూ) వరంగల్ నగర ముఖ్య కార్యకర్తల సమావేశం కాశీబుగ్గ జోన్ కార్యదర్శి పరిమళ గోవర్ధన్ రాజు అధ్యక్షతన స్థానిక అండర్ బ్రిడ్జి ప్రాంతంలోని ఓంకార్ భవన్ లో ఆదివారం నిర్వహించినారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ బూర్జువా భూస్వామ్య పాలక పార్టీలు ప్రజా సంపదను దోచుకోవడమే లక్ష్యంగా అగ్రవర్ణ అగ్రకుల ఆధిపత్యంతో నూటికి 93శాతంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీలను అణిచివేస్తూ దోచుకుంటున్నారని మరోవైపు ఎన్నికల్లో ఓట్లు సీట్లు అధికారం సంపాదించడానికి మభ్యపెట్టే హామీలతో నోట్లతో ఓట్లనుకొని గెలవడానికి ప్రయత్నిస్తున్నారని ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు లాంటిదన్నారు. ప్రజలకు సేవ చేయాలనే ధృక్పథం ఉన్న ఏ ఒక్క పార్టీ అభ్యర్థి ఓటర్లను ప్రలోభ పెట్టకుండా ఓటర్లను ఒప్పించి గెలవాలి కానీ ఆ దమ్ము ఎంసీపీఐ(యూ) మినహా ఏ పార్టీకి లేదన్నారు. అసెంబ్లీ టైగర్ ఓంకార్ ఆశయ సాధన కోసం సామాజిక న్యాయాన్ని సాగించే దిశగా ముందుకు సాగాలని ప్రజల్లో చైతన్య నింపేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని తద్వారా ఎర్ర జెండా వారసత్వాన్ని నిలబెట్టాలని అప్పుడే ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించాలని కోరారు. ఈసమావేశంలో పార్టీ నగర కార్యదర్శి, తూర్పు అభ్యర్థి సుంచు జగదీశ్వర్, నగర నాయకులు మాలి ప్రభాకర్, అప్పనపురి నరసయ్య, ప్రేమలత అనూష, సుధీర్, రాయినేని ఐలయ్య, ఇట్టినేను సూరయ్య నలివెల రవి, శరత్ బాబు తదితరులు పాల్గొన్నారు.

అరూరి గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-ఐనవోలు



నవంబర్ 30వ తేదీన జరగబోయే సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఐనవోలు మండలంలోని ఉడుత గూడెం గ్రామంలో అరూరి రమేష్ గెలుపు కోసం గ్రామపార్టీ అధ్యక్షులు తోట రాజేంద్రప్రసాద్, గ్రామ సర్పంచ్ బరిగెల ఆరోగ్యం అధ్యక్షతన గ్రామస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచార ప్రారంభ సమావేశానికి ముఖ్య అతిదిగా గ్రామ పార్టీ ఇన్చార్జి,ఆత్మ కమిటీ జిల్లా డైరెక్టర్ కట్కూరి రాజు , నియోజకవర్గ అధికార ప్రతినిధి మిద్దపాక రవీందర్ హాజరై గ్రామాల్లో పార్టీ శ్రేణులు సమన్వయంతో పని చేసి అరూరి రమేష్ ని లక్ష ఓట్ల మేజారిటీతో గెలిపించాలని పిలుపు నిచ్చారు. కారు గుర్తుకు ఓటు వేయాలని గ్రామంలో ప్రచారం నిర్వహించి ఎన్నికల ప్రచార కర పత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది. గ్రామంలోని బూతు స్థాయి ఇన్చార్జిలుగా తాటికాయల ఆనందం, మిద్దపాక యాదగిరిని ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు జన్నపరెడ్డి దేవిక రెడ్డి, రైతు సమన్వయ సభ్యులు ఆకారపు యాదవ రెడ్డి, ఉప సర్పంచ్ పేరుకు కిరణ్ ,గ్రామ ఉపాధ్యక్షులు మల్లయ్య, గ్రామ ప్రధాన కార్యదర్శి చిదురాల అనిల్, రైతు విభాగం అధ్యక్షులు భూపాల్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు నీరటి వీరస్వామి, ఎస్సీ సెల్ అధ్యక్షులు గడ్డం యాదగిరి, తాటికాయల చింటూ మిద్దపాక మహేందర్,ఎలియా, రమేష్ ,నరేష్ ,సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ తొలి జాబితాలో నలుగురు అభ్యర్థులు ఖరారు..

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి:






కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన తొలి జాబితాలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో నలుగురు అభ్యర్థులకు చోటు దక్కింది. ములుగు, నర్సంపేట, భూపాలపల్లి, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గాల అభ్యర్థులను ప్రకటించారు. జిల్లాలోని 12 శాసనసభ నియోజకవర్గాల్లో 4 నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించగా, మరో 8 నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించాల్సి వుంది. ప్రకటించిన నలుగురు అభ్యర్థుల్లో ఇద్దరు మహిళా నేతలుండడం గమనార్హం. మరో 8 నియోజకవర్గాల నుండి పార్టీ టికెట్‌లనాశిస్తున్న నేతల్లో ఆందోళన వ్యక్తమవుతుంది. బస్సు యాత్రకు ముందే రెండో జాబితా సైతం విడుదల చేసే అవకాశమున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన తొలి జాబితాలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన 4 నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించారు. ఇందులో ములుగు నియోజకవర్గం (ఎస్టీ) నుండి సిట్టింగ్ ఎమ్మెల్యే సీతక్క పేరుతోపాటు భూపాలపల్లి నుండి గండ్ర సత్యనారాయణరావు, నర్సంపేట నుండి దొంతి మాధవరెడ్డి, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం (ఎస్సీ) నుండి సింగాపురం ఇందిరా పేర్లు ఖరారయ్యాయి. తొలి జాబితాలో ప్రకటించిన 4 నియోజకవర్గాల్లో మూడు నియోజకవర్గాల్లో అభ్యర్థిత్వాల విషయంలో పెద్దగా పోటీ లేదు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో మాత్రం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిత్వం కోసం ముగ్గురు అభ్యర్థులు పోటీపడ్డారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడైన దొమ్మాటి సాంబయ్య సైతం ఈ నియోజకవర్గం నుండి పార్టీ టికెట్‌నాశించారు. సింగాపురం ఇందిరా, దొమ్మాటి సాంబయ్యల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. ఎట్టకేలకు పార్టీ టికెట్‌ను 'సింగాపురం' దక్కించుకుంది.

- నేతల్లో ఆందోళన..

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని కాంగ్రెస్ నేతల్లో తొలి జాబితాలో 4గురు అభ్యర్థులనే ఖరారు చేయడంతో మిగతా 8 నియోజకవర్గాల నుండి పార్టీ టికెట్‌నాశిస్తున్న నేతల్లో ఆందోళన వ్యక్తమవుతుంది. వరంగల్ పశ్చిమ, వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, జనగామ, మహబూబాబాద్, డోర్నకల్, పాలకుర్తి, పరకాల నియోజకవర్గాల నుండి కాంగ్రెస్ పార్టీ టికెట్‌నాశిస్తున్న నేతల్లో ఉత్కంఠ మరింత పెరిగింది. ఇప్పటికీ చాలా మంది పార్టీ నేతలు ఢిల్లీలోనే మకాం వేసి పార్టీ టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. పిసిసి మాజీ ఛీఫ్ పొన్నాల లక్ష్మయ్య కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన నేపథ్యంలో బిసి నేతలకు టికెట్ పంపకంలో ప్రాధాన్యతనిచ్చే అవకాశాలున్నాయని చర్చ జరుగుతుంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ ప్రకటించిన తొలి జాబితాలో ములుగు (ఎస్టీ), స్టేషన్‌ఘన్‌పూర్ (ఎస్సీ) రెండు రిజర్వ్‌డ్ నియోజకవర్గాలు కాగా, భూపాలపల్లి, నర్సంపేట నియోజకవర్గాలు జనరల్ రిజర్వ్‌డ్. మిగతా 8 నియోజకవర్గాల్లోనూ 2 ఎస్టీ రిజర్వ్‌డ్ నియోజకవర్గాలు మహబూబాబాద్, డోర్నకల్ వున్నాయి. వర్ధన్నపేట ఎస్సీ రిజర్వ్‌డ్ నియోజకవర్గముంది. మిగతా 5 నియోజకవర్గాల్లో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో బిసి సామాజిక వర్గానికి చెందిన మాజీ మంత్రి కొండా సురేఖకు పార్టీ టికెట్ దాదాపు ఖరారైందని ప్రచారం జరుగుతుంది. వరంగల్ పశ్చిమ, పరకాల, పాలకుర్తి, జనగామ నియోజకవర్గాల్లో 'రెడ్డి' సామాజిక వర్గానికి చెందిన నేతలే అధికంగా పోటీ పడుతున్నారు. పరకాల నియోజకవర్గం నుండి తాజాగా మాజీ మావోయిస్టు నేత గాజర్ల అశోక్ కాంగ్రెస్ టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. అశోక్ బిసి సామాజిక వర్గానికి చెందిన నేత కావడం గమనార్హం. పార్టీ తుది జాబితాను ప్రకటిస్తే త్వరితగతిన ప్రచారంలోకి దిగాలని ఆశావహులు ఎదురుచూస్తున్నారు. జాబితా ప్రకటనలో తీవ్ర జాప్యం జరుగుతుండడంతో ఆశావహుల్లో ఉత్కంఠ నెలకొంది.

'పల్లా'కే తొలి బి ఫారమ్ లేట్‌గా వచ్చినా లేటెస్ట్‌గా..

- అభ్యర్థుల్లో హై టెన్షన్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయప్రతినిధి:

ఉమ్మడి వరంగల్ జిల్లాలో చివరి దశలో రంగ ప్రవేశం చేసిన ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి అందరి కంటే ముందు పార్టీ బి ఫారమ్ అందుకోవడం చర్చనీయాంశంగా మారింది. ఆగస్టులో సీఎం కేసీఆర్ 115 మంది పార్టీ అభ్యర్థులను ప్రకటించిన విషయం విదితమే. ఆదివారం అందరికీ పార్టీ బి ఫారమ్‌లు అందచేస్తారని ఆశించి అభ్యర్థులందరూ రాజధానికి చేరుకున్నారు. తీరా సీఎం కేసీఆర్ 51 మంది అభ్యర్థులకు మాత్రమే బి ఫారమ్‌లు అందచేశారు. దీంతో బి ఫారాల కోసం వెళ్లిన ఇతర అభ్యర్థుల్లో టెన్షన్ పెరిగింది. బిఆర్ఎస్ వర్గాలు చెబుతున్న కథనాలపై అభ్యర్థుల్లోనూ ఆందోళన వ్యక్తమవుతుంది. సీఎం కేసీఆర్ లక్కీ నెంబర్ 6 కాబట్టి 51 మంది అభ్యర్థులకు మాత్రమే బి ఫారాలిచ్చారని బిఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. ఈ కథనంపై ఎవరికి నమ్మకం కుదరడం లేదు. భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ అభ్యర్థులను 115 మందిని ఒకేసారి ప్రకటించింది. ఆదివారం అందరికీ బి ఫారాలను అందచేస్తారని భావించినా ఇందుకు భిన్నంగా 51 మందికి మాత్రమే బి ఫారాలను అందచేయడం చర్చనీయాంశంగా మారింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 12 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 11 అసెంబ్లీ నియోజకవర్గాలను ఒకేసారి సీఎం కేసీఆర్ అభ్యర్థులను ప్రకటించారు. కేవలం జనగామ నియోజకవర్గం మాత్రమే తొలుత పెండింగ్‌లో పెట్టారు. చివరకు ఈ నియోజకవర్గం నుండి సిట్టింగ్ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిని మార్చి ఆయన స్థానంలో ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డికి పార్టీ టికెట్ ఖరారు చేశారు. జిల్లాలో 'పల్లా' కంటే ముందు పేర్లు ఖరారైన అభ్యర్థులెవరికీ బి ఫారం ఇవ్వని సీఎం కేసీఆర్ ఆదివారం జిల్లాకు చెందిన పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఒక్కడికి మాత్రమే బి ఫారమ్ ఇవ్వడం గమనార్హం. మిగతా 11 మంది అభ్యర్థులు, వారి అనుచరుల్లో ఆందోళన వ్యక్తమవుతుంది.

- బిఆర్ఎస్ వర్గాల్లో ఆందోళన..

115 మంది అభ్యర్థులను ఒకేసారి ప్రకటించి విపక్షాలకు షాక్ ఇచ్చిన సీఎం కేసీఆర్, అందరూ ఊహించినట్టు అందరికీ కాకుండా కేవలం 51 మందికే బి ఫారాలిచ్చి బిఆర్ఎస్ వర్గాలతోపాటు, రాజకీయ పరిశీలకులకు సైతం షాక్ ఇచ్చారు. దీంతో దీని వెనుక మర్మమేమిటీ ? అని సర్వత్రా చర్చించుకుంటున్నారు. సీఎం కేసీఆర్ లెక్క ఎవరికీ అంతుపట్టడం లేదు. చాలా మంది అభ్యర్థుల అనుచరులు తమ నేత బి ఫారమ్ అందుకోగానే బాణాసంచా కాల్చాలని రంగం సిద్ధం చేసుకున్నారు. తీరా సీఎం కొంత మందికి మాత్రమే బి ఫారమ్‌లిచ్చి సరిపెట్టడం ఎవరికీ అంతుపట్టడం లేదు. మిగిలిన అభ్యర్థులకు బి ఫారాలిస్తారా ? లేక కొంత మందిని మార్చే ఉద్దేశం వుందా ..? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.



- 'పల్లా'కే ఎందుకు..

ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి జనగామ బిఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డికి మాత్రమే సీఎం కేసీఆర్ బి ఫారమ్ అందచేశారు. జిల్లాలో అందరు అభ్యర్థులను ప్రకటించినా కేవలం జనగామ నియోజకవర్గాన్ని మాత్రమే పెండింగ్‌లో పెట్టి చివరకు 'పల్లా'కు ఖరారు చేసిన సీఎం కేసీఆర్, తొలుత 'పల్లా'కు మాత్రమే పార్టీ బి ఫారమ్ ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. ఈనెల 16న జనగామలో బిఆర్ఎస్ బహిరంగసభ వున్న నేపథ్యంలోనే 'పల్లా'కు అందరి కంటే ముందు బి ఫారమ్ ఇచ్చి వుంటారని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. జనగామలో జరిగే బహిరంగసభను విజయవంతం చేయడానికి 'పల్లా' తీవ్రంగా కృషి చేస్తున్నారు. లక్ష మందిని తరలించడమే టార్గెట్‌గా నేతలు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు.

- అభ్యర్థుల్లో టెన్షన్..

జిల్లాలోని 11 నియోజకవర్గాల అభ్యర్థుల్లో పలువురిలో టెన్షన్ నెలకొంది. సీఎం కేసీఆర్ బి ఫారాలివ్వకుండా ఆపిన నేపథ్యంలో ఏమైనా మార్పులు, చేర్పులుంటాయేమోనన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. 16వ తేదీన జనగామలో సీఎం బహిరంగసభ వుండడంతో ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ అభ్యర్థులందరూ ఈ సభలో పాల్గొననున్నారు. అంతేకాకుండా సభను విజయవంతం చేయడానికి భారీ జన సమీకరణ చేసే అవకాశాలున్నాయి. జనగామ జిల్లానే కాకుండా పక్క జిల్లాల నుండి కూడా ప్రజలను తరలించనున్నారు. ఏదేమైనా సీఎం కేసీఆర్ వ్యవహారశైలి బిఆర్ఎస్ అభ్యర్థుల్లో టెన్షన్ పుట్టించింది. బి ఫారాలను అందుకుంటే తప్పా అభ్యర్థుల్లో టెన్షన్ తగ్గేట్టు కనిపించడం లేదు.

తూర్పులో కారు పరుగులేత్తెనా..! నన్నపనేని కి అందని బీ ఫారం

- గందర గోళంలో బీఅర్ఎస్ కార్యకర్తలు

నవతెలంగాణ-వరంగల్



శాసన సభ ఎన్నికల్లో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో బీఅర్ ఎస్ అభ్యర్థిగా నన్నపనేని నరేందర్ ప్రకటించినప్పటికీ ఆదివారం బీఅర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖరరావు మాత్రం వరంగల్ తూర్పు నియోజకవర్గంలో బీఅర్ ఎస్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు నన్నపనేని నరేందర్‌కు బీ ఫారం ఇవ్వకపోయేసరికి కార్యకర్తల్లో ఉత్కంఠత చోటు చేసుకుంది. తూర్పులో నన్నపునేనికి బదులుగా మరేవరికైనా ఇచ్చే అవకాశాలు ఉన్నాయో ఏమో అని పలువురు చర్చించుకుంటున్నారు.ఒక వేళ తూర్పులో సిటింగ్ స్థానం కు బీ ఫారం ఇచ్చే అవకాశాలు ఉన్నాయా? లేవా అని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సర్కారు ప్రజలకు ఇస్తానన్న గృహలక్ష్మి, దళిత బంధు, బీసీ బంధు, మైనారిటీ బంధు వంటి పథకాలు అధికార పార్టీ వర్గీయులకు అందాయని, క్షేత్రస్థాయిలో చాలామంది నిరుపేదలకు అంద లేదనే ఆరోప ణలు వినవస్తున్నాయి.తూర్పు నియోజకవర్గ ప్రజలు ఎలక్షన్లలో బీ అర్ఎస్ పార్టీకి ఓటు వేయడానికి కొంత అనాసక్తి చూపుతున్నట్లు పలువురిలో చర్చ సాగుతుంది. వరంగల్ తూర్పు నియోజక వర్గం కాంగ్రెస్ కు కంచుకోటగా ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన నుండి రెండు దఫాలు తూర్పు నియోజకవర్గంలో గులాబీ జెండాకు పట్టం కట్టారు. కాని ఈ సారి తూర్పులో సిట్టింగ్ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ కు కార్పొరేటర్ ల అసమ్మతి సెగ ఇటీవలనే తగిలినట్లు రహస్య సమావేశాలు పెట్టుకుని, నేరుగా కేటీఆర్ సమక్షంలో కలిసి ఉండాలని చెప్పినప్పటికీ కేటీఅర్ వరంగల్ పర్యటనకు వచ్చే ముందు అసమ్మతి కార్పొరేటర్లను పిలిచి కార్పొరేటర్లు కు సుమారుగా రూ.8నుండి పది లక్షలు ఇస్తామని ఎమ్మెల్యే ఒప్పందం చేసుకున్నా రని సమాచారం. అయినప్పటికీ పూర్తి స్థాయిలో సహక రించడం లేదని, కొంత మంది కార్పొరేటర్లు మాత్రం ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీ లోకి వెళ్ళే టట్లు ఉన్నారనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇది ఇలా ఉంటే గుడిసె వాసుల అందరికీ పట్టాలు ఇవ్వక పోవడం తో పాటు, కనీసం జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూంలు ప్రారంభించి అరు నెలలు అయినా ఇంతవరకు పంపిణీ చేయక పోవడం పట్ల కొంత మంది సీనియర్, జూనియర్ జర్నలిస్ట్ లు సైతం కొంత మేరకు దూరంగానే ఉంటున్నట్లు సమాచారం. ప్రభుత్వ పథకాలు నిరు పేదలకు అందకపోవడం తో చాలా మంది ప్రజలు బీ అర్ ఎస్ పార్టీ కి ఓట్లు వేస్తారో లేదో అనే సంశయం నెలకొని ఉంది. ఒక వేళ తూర్పులో ప్రత్యర్థులు బలమైన వారు లేకుం టే నన్నపనేని గెలువడం సులభం అవుతదని, కాంగ్రెస్ , బీజేపీ అభ్యర్థులను ఖరారు చేస్తే నే తప్ప తూర్పులో కారు బ్రేకులు పడతాయా? పరుగు లేత్తుతదా అని చెప్పొచ్చు అని రాజకీయ విశ్లేషకులు తెలుపుతున్నారు.

కాంగ్రెస్ పార్టీ తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

నవతెలంగాణ-పర్వతగిరి



త్వరలో జరుగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడం ఖాయ మని, రాష్ట్రాభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని వర్ధన్నపేట నియోజక వర్గం నాయకులు, విశ్రాంత ఐ పి ఎస్ అధికారి కె ఆర్ నాగరాజు అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గం లోని పర్వతగిరి మండలం ఏనుగల్ గ్రామంలో ఆదివారం ప్రతి ఇంటికి వెళుతు కాంగ్రెస్ పార్టీ అమలు చేయబోతున్న గ్యారంటీ పథకాలైన గృహలక్ష్మి, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, యువ వికాసం, చేయూత 6 గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటు వేయమని, ప్రజల ఆశీస్సులు కాంగ్రెస్ పార్టీకి ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తొర్రి పద్మ,సంపత్, నాయకులు, కార్యకర్తలు,మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలం లోని తురుకల సోమారం,గుంటూరు పల్లి చెరువుముందు తండాలో మండల పార్టీ అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యం లో ఇంటింటికీ కాంగ్రెస్ ప్రచారం జోరుగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా ఉపాధ్యక్షుడు పి అనిల్ రావు,సునీల్ రావు,ఉప సర్పంచ్ రాఘవులు,ఎంపిటిసి సరోజన,లచ్చు నాయక్,నాయకులు అక్బర్ పాషా, మహేష్,సుధాకర్,వీరయ్య,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో నెక్కొండ ఫీల్డ్ అసిస్టెంట్ మృతి

నవతెలంగాణ-నెక్కొండ



నెక్కొండలోని జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో పనిచేస్తున్న నెక్కొండ గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ రాపాక వీరభద్రస్వామి (47) అనారోగ్యంతో శనివారము రాత్రి మతి చెందారు. అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం రాత్రి పరిస్థితి విషమించి మతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.మతుడికి భార్య యమున, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ మతికి పిసిసి సభ్యులు రంజిత్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు హరిప్రసాద్, మండలాధ్యక్షుడు బక్కి అశోక్, సర్పంచ్ యమున రెడ్డి సంతాపం తెలిపారు.

- బీఆర్ఎస్ శ్రేణుల సంతాపం

ఫీల్డ్ అసిస్టెంట్ వీరభద్రస్వామి మతికి సొసైటీ చైర్మన్ మారం రాము, బార్ అసోసియేషన్ అధ్యక్షులు రమేష్ యాదవ్, నాయకులు చెన్నకేశవరెడ్డి, ఉపసర్పంచ్ వీరభద్రం, తోట సాంబయ్య, కిషన్ రెడ్డి, కష్టారావు, బిక్షపతి, భాస్కర్ రెడ్డి , యాకాంతం , శ్రీనివాస్ , వేణుగోపాల్ బొడ్డుపల్లి రాజు, శ్రీనాథ్ తదితరులు సంతాపం తెలిపారు.

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

నవతెలంగాణ -నెక్కొండ

నెక్కొండలో ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మ వారిని ఆదివారం బాల త్రిపుర సుందరి దేవి అలంకారంలో అలంకరించి పూజలు చేశారు. అమ్మవారి ఉత్సవ మూర్తికి పంచామృతాభిషేకాలు నిర్వహించడంతో పాటు ఆలయంలో కొలువు దీరిన దేవతా మూర్తులకు విశేష పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు బివిఎస్ శాస్త్రి, వేద పండితులు బూరుగుపల్లి శ్రావణ శాస్త్రి ఆధ్వర్యంలో గణపతి పూజ పుణ్యాహవాచనం నవగ్రహ పూజ సర్వతోభద్ర మండప పూజ లు నిర్వహించిన అనంతరం బాల త్రిపుర సుందరీ దేవి అలంకారంలో అమ్మ వారిని కొలిచి పూజలు చేశారు. విగ్రహ దాతలు దోర్నాల ధర్మారెడ్డి-వెంకటరమణ, గడ్డం సూరయ్య- విజయ, అయిలా విజయ్-సరస్వతి, మాలాదారులు పొట్లపల్లి సురేష్, చిన్నూరి కార్తీక్, వెంకటేష్, పవన్, అఖిల్, సత్తిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఆదిత్యలు పూజాధి కార్యక్రమాలను నిర్వహించగా శ్రీరామలింగేశ్వర సేవా సమితి సభ్యులు వడ్డాలపు నరేష్, మార్త రాఘవేంద్ర, అన్ను, గన్ను సత్యనారాయణ, బండి సునీత,కల్వచర్ల సంగీత తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా ప్రారంభమైన శ్రీభద్రకాళి దేవీ శరన్నవరాత్రులు

నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శ్రీభద్రకాళీ దేవీశరన్నవరాత్ర మహోత్సవములు అత్యంత వైభవోపేతంగా ఆదివారం ప్రారంభం అయ్యాయి. ఉదయం గం॥ 4-00లకు నిత్యాహ్నికం నిర్వర్తించిన పిమ్మట అర్చకులు అమ్మవారికి ఉత్సవానుజ్ఞ ప్రార్ధన జరిపారు. అమ్మవారు అనుగ్రహించిందన్న సూచన రాగానే గణపతి పూజా, పుణ్యాహ వాచనం, ఉత్సవ పూర్వాంగ విధి నిర్వహించిన పిమ్మట అమ్మవారికి పూర్ణాభిషేకం నిర్వహించారు. పంచామతాలు, పంచోదకాలు, ఔషధులు, వక్షపల్లవ కషాయాలు, సుగంధ ద్రవ్యాలు ఇత్యాది పలు విధములైన వస్తు సంభారములతో రెండు గంటలపాటు సాగిన ఈ అమ్మవారి అభిషేకం భక్తులకు ఒక అమితమైన ఆనందాన్ని కలిగించింది. అనంతరం నవరాత్రులను ఆలయ కార్యనిర్వహణాధికారి శేషుభారతి జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు భేరీపూజ జరిపిన అనంతరం ఉత్సవాల ధ్వజారోహణం జరిపారు. అమ్మవారిని బాలా త్రిపురసుందరిగా అలంకరించి పూజారాధనలు జరిపిన తర్వాత అమ్మవారిని ఉదయం వషభ వాహన సేవమీద సాయంకాలం మగవాహన సేవ మీద ఊరేగించారు. ప్రముఖులలో ఫైనాన్స్ డిపార్ట్మెంట్ జాయింట్ సెక్రెటరీ హరిత, ఐ.ఏ.ఎస్ తదితరులున్నారు.



- భక్తులతో కిటకిట లాడిన దేవాలయం

భద్రకాళి దేవి శరన్నవరాత్రులు ప్రారంభం అయిన సందర్భంగా మొదటి రోజు ఆదివారం రావడంతో భద్రకాళి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఉదయం ఐదు గంటల నుండే ఆలయానికి సందర్శికుల తాకిడి మొదలయ్యింది రాను రాను భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి విచ్చేశారు. ఆలయ అధికారులు క్యూ లైన్ లో ఏర్పాటు చేయడంతో క్యూ లైన్ ల గుండా భద్రకాళి అమ్మవారిని అమ్మవారి దర్శనానికి సుమారుగా రెండు గంటల సమయం పట్టింది. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఆలయ అధికారులు మంచినీటి వసతి ఉచిత భోజన వసతి ప్రసాదాన్ని అందజేశారు.

గంగాదేవి తండాలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

నవతెలంగాణ- నెక్కొండ



మండలంలోని వెంకటాపురం గ్రామ శివారు గంగాదేవి తండాలో ఆదివారం బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులకు మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో 30 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. బర్రె యాకయ్య, సుంకరి రాజమౌళి, గుర్రం రాజు, కావటి రాజేష్, మొలంగూరి యాదగిరి శివరాత్రి రాజు ఆకుల నవీన్, యాసారపు వెంకటరమణ, ఈశ్వర్ గుగులోతు, శ్రీనివాస్, సొంటి రెడ్డి రజిని, సొంటి రెడ్డి మునీందర్, ఆనపురెడ్డి నరేష్లు పార్టీలో చేరినవారిలో వున్నారు.కార్యక్రమంలో పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండి శివకుమార్, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు లావుడియా తిరుమల్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గై లక్ష్మణ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రావుల మహిపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సింగం ప్రశాంత్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బోడ ప్రవీణ్, బొల్లె బోయిన సురేష్, బొడ్డుపల్లి యాదగిరి, మాజీ సర్పంచ్ వంగాల బాబు, పోలబోయిన వెంకన్న, గునిగంటి సురేష్, బండారి సంతోష్, బండారి అనిల్ పాల్గొన్నారు. కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించిన ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాలో దొంతి మాధవరెడ్డి పేరు రావడంతో నెక్కొండలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ర్యాలీ నిర్వహించి టపాసులు పేర్చి సంబరాలు జరుపుకున్నారు.

కారల్ మార్క్స్ నగర్ లో బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం

నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ పరిధిలోని కారల్ మార్క్స్ నగర్ లో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాపర్తి శ్రీనివాస్ అధ్వర్యంలో ఆదివారం ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించారు. బిజెపి, కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోవద్దని ప్రజలను కోరారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలు దేశంలో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
సోమవారం | అక్టోబర్ 16, 2023 | www.navatelangana.com

కళాకారుల హక్కుల కోసం సంఘటితంగా ఉద్యమించాలి

నవతెలంగాణ-శాయంపేట:

కళాకారులు తమ హక్కుల సాధన కోసం సంఘటితంగా ఉద్యమించి సమస్యలను పరిష్కరించుకోవాలని కోలాట కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు పోలుసాని దేవేంద్రరావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఆదివారం కోలాట కళాకారుల సమావేశం జరుగగా ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో కళాకారులు సమిష్టిగా ఉద్యమించి కేసుల పాలైన, ప్రభుత్వం తగిన గుర్తింపు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేద కళాకారులకు ఇండ్ల స్థలాలు, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, హెల్త్ కార్డులు, 10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పై అవగాహన కార్యక్రమంలో కళాకారులను ప్రభుత్వం వినియోగించుకోవాలని కోరారు. కళాకారులకు తగిన గుర్తింపు ఇవ్వకుంటే రాబోయే రోజుల్లో ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కుడుముల కుమార్, మండల అధ్యక్షులు కోయ్యాడ చంద్రయ్య, కళాకారులు పాల్గొన్నారు.

ఉపాధ్యక్షులుగా ఎండి అంకుషావలి ఎన్నిక

నవతెలంగాణ-వేలేరు



నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షులుగా జెడ్పిహెచెస్ వేలేరు ఉద్యోగి ఎండి అంకుషావలి ఎన్నికయ్యారు. ఆదివారం హన్మకొండలో జరిగిన అసంఘ ఎన్నికలో జిల్లా అధ్యక్షులుగా నేరెళ్ల విజయకుమార్, ఉపాధ్యక్షులుగా ఎండి అంకుషావలి, జనరల్ సెక్రెటరీగా చాగంటి రవి, సహాయ కార్యదర్శిగా మోదీ కిరణ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎండి అంకుషావలి మాట్లాడుతూ నాల్గవ తరగతి ఉద్యోగుల సంక్షేమానికి కిషిచేస్తానన్నారు. తనపై నమ్మకంతో ఉపాధ్యక్షునిగా ఎన్నుకున్న ప్రతి ఉద్యోగికి కార్యవర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలుతెలిపారు.

ఆర్‌పీఐ ఎమ్మెల్యే అభ్యర్థులుగా రవికుమార్, స్నేహలతలు ఖరారు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా





రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా అత్త వాలే జాతీయ అధ్యక్షులు కేంద్ర మంత్రివర్యులు రామదాసు అతవాలే ఈరోజు ఉమ్మడి వరంగల్ జిల్లాలో రెండు ఎమ్మెల్యే అభ్యర్థులను ఖరారు చేయడం జరిగింది. ఆర్పి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పసుల రవికుమార్, పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా, ఖరారు అదేవిధంగా ఆర్.పి.ఐ తెలంగాణ మహిళా అధ్యక్షురాలుగా సరిగొ ముల స్నేహలత వర్ధన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా వీరిద్దరిని ఖరారు చేయడం జరిగింది, ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ఆర్.పి.ఐ పార్టీని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్థాపించినారు ఇప్పటికీ 67 సంవత్సరాలు అవుతుంది పార్టీ స్థాపించి, ఆర్.పి.ఐ పార్టీలో సేవ చేసినందుకు ఆ పార్టీ టికెట్ ఖరారు చేసినందుకు ముందుగా మేము మా జాతీయ అధ్యక్షులకు కతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాము. ఈ సందర్భంగా పసుల రవికుమార్ మాట్లాడుతూ పరకాల నియోజకవర్గ నిరంతరం పాటు పడతానని నిరంతరం ప్రజల కష్టసుఖాల్లో ఉంటూ పాలుపంచుకుంటూ వారికి ఒక అక్కలా ఒక చెల్లెలా ఒక అన్నలా ఉంటానని నియోజకవర్గంలో పది సంవత్సరాల నుంచి ఎమ్మెల్యేగా చల్లా ధర్మారెడ్డి నియోజకవర్గ అభివద్ధి కొరకు ఏం చేశాడు కేవలం తన స్వార్థం గురించి భూ కబ్జాలు కాంట్రాక్టులకు వేలకోట్ల ఆస్తులు ఆక్రమించిన చల్లా ధర్మారెడ్డికి మళ్లీ పట్టం కడితే నియోజకవర్గంలో వర్గంలో భూ కబ్జాలు రౌడీషీటర్లు గుండాలుగా చలామైనావుతారు. పరకాల నియోజకవర్గ ప్రజలునన్ను ఆదరిస్తారని అన్నారు. నీను ఇంటికి పంపి రోజులు దగ్గర పడ్డాయని అన్నారు.

బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్తేజం

నవతెలంగాణ-హన్మకొండ

ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ బి ఆర్ ఎస్ మేనిఫెస్టో ప్రకటించిన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులకు బి ఫామ్ లు అందించిన సందర్భంగా హనుమకొండలోని కాళోజి జంక్షన్ వద్ద కూడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ ఆధ్వర్యంలో సంబరాలు జరిగాయి. గ్రేటర్ 31 డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు , సుందర్ రాజు యాదవ్ మాట్లాడుతూ పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్తేజాన్ని నింపిన కెసిఆర్ ఈ ప్రకటనతో సీఎం కెసిఆర్ బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ నియోజకవర్గం లోని పలు డివిజన్ల లో సంబరాలు చేసుకున్న బిఆర్ఎస్ నాయకులు మునుముందు రాబోయే రోజుల్లో పేద ప్రజల ఆశాజ్యోతి గా వెలుగుందుతారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్

నవతెలంగాణ-సుబేదారి



భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో అక్టోబర్ 16 నుంచి 20 వరకు జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్స్ హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ గ్రౌండ్ లో నిర్వహిస్తున్నామని వాటిని జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి పిలుపునిచ్చారు. క్రీడాకారుల ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడం క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవడం కోసం, క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని, పోటీల పట్ల యువత ను సంసిద్ధం చేసింది కోసం, డివైఎఫ్ఐ పోరాటాలతో పాటు క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించడం, ప్రోత్సహించడం కోసం ఈ కార్యక్రమం నిర్వహిస్తుందని అని తెలిపారు.క్రికెట్ క్రీడలో పాల్గొనే ఆసక్తి గల క్రీడాకారులు వివరాల కోసం8074006616, 7330988693 నెంబర్లకు ఫోన్ చేసి పేరు నమోదు చేసుకోగలరని అన్నారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్, జిల్లా ఉపాధ్యక్షులు మంద సుచందర్, డివైఎఫ్ఐ నాయకులు సముద్రాల అనిల్, మెట్టు సమ్మయ్య పాల్గొన్నారు.

● అథ్లెటిక్ క్రీడాకారులకు సౌకర్యాలు ఏవి..?

అథ్లెటిక్ క్రీడాకారులకు సౌకర్యాలు లేవన్నారు. హనుమకొండ జేఎన్ఎస్ గ్రౌండ్ లో మూడు రోజులపాటు నిర్వహిస్తున్న జాతీయస్థాయి అథ్లెటిక్ ఛాంపియన్షిప్ కు హాజరైన క్రీడాకారులకు సరైన వసతులు కల్పించక పోవడంతో దూర ప్రాంతాల నుంచి వచ్చే క్రీడాకారులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. వారికి భోజనము, వసతి లేకపోవడం, జాతీయస్థాయిలో నిర్వహించే క్రీడలకు కనీసం క్రీడాకారులకు వసతులు కల్పించకపోవడం ఏంటని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తిరుపతి అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వారికి సరైన వసతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.


దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

నవతెలంగాణ-ఆత్మకూర్

ఆత్మకూర్ మండల కేంద్రంలోని పోచమ్మ సెంటర్లో శ్రీ వేణుగోపాలస్వామి భజనమండలి ఆధ్వర్యంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి.శైలపుత్ర అవతారంలో అమ్మవారిని అలంకరించారు.అర్చకులు ఆరుట్ల మాధవమూర్తి ప్రత్యేక పూజలు చేశారు.భక్తులు పూజలు చేశారు. భజనభక్తులు అమ్మవారి కీర్తనలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పర్వతగిరి రాజు, పరికరాల వాసు,సతీష్,సత్యనారాయణ,పాపని రవీందర్,తనుగుల సందీప్ గ్రామ మహిళలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జిఎస్ ఆర్ ఎంపికపై స్వీట్లు పంపిణీ

నవతెలంగాణ-శాయంపేట



తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే శాసనసభ ఎన్నికలలో భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా గండ్ర సత్యనారాయణ రావు ఎంపిక చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో స్వీట్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో గండ్ర సత్తన్న గారి అభ్యర్థిత్వం ఖరారు చేసినందుకు ఏఐసీసీ, టీపీసీసీ పార్టీ నేతలందరికీ ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గ ప్రజల ఆశీర్వాద బలంతో భూపాలపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపు ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎండి వలి హైదర్, వైనాల కుమారస్వామి, మామిడిపల్లిసాంబయ్య, నిమ్మల రమేష్, కుక్కల బిక్షపతి, మార్కండేయ, రఫీ, రాజేందర్, వీరన్న, కట్టయ్య, కుమారస్వామి, పత్తి శీను, విష్ణు పాల్గొన్నారు.

అధ్వాన్నంగా కేసీఆర్ కాలనీ

● డ్రైనేజీ లేక రోడ్లపైనే వాడకనీరు..దోమలకు నిలయాలు

● ప్రతి ఇంటికి నల్లా లేని దుస్థితి

నవతెలంగాణ-ఆత్మకూర్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన డబుల్ బెడ్‌రూంలలో సైడ్ డ్రైనేజీలు నిర్మించకుండా పోవడంతో రోడ్లపైనే వాడుక నీరు నిలుస్తుంది.సిట్టింగ్ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అత్తగారి ఊరైనటువంటి ఆత్మకూరు మండలం కటాక్షపూర్ గ్రామంలో ఒక్కరు రూ.80 వేలకు చొప్పున రెండు గుంటల భూమిని 60 మంది లబ్దిదారులు సొంత డబ్బులతో కొనుగోలు చేయడంతో అందులో 60 డబుల్ బెడ్‌రూంలను ఆయన అల్లుడు నిర్మించారు. డబుల్ బెడ్‌రూం ల కాలనీకి కెసిఆర్ కాలనీ అని నామకరణం చేసి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చేతులమీదుగా ప్రారంభోత్సవం చేశారు.కెసిఆర్ కాలనీలో లబ్దిదారులకు వాడకపు నీరు, వర్షం నీరు పోయేందుకు డ్రైనేజీ నిర్మించకపోవడంతో ఆనీరు అంతా రోడ్లపైకి వచ్చి నిల్వ ఉండడంతో దోమలకు నిలయంగా మారుతున్నాయని కాలనీవాసులు అంటున్నారు. దుర్వాసనతో పాటు దోమలు అధికంగా ఉండడంతో జ్వరాల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం మిషన్ భగీరథ నీరు కూడా అందడం లేదని లబ్దిదారులు అందరూ కలిసి కొనుగోలు చేసిన భూమిలోని బోరు నీటిని వాడుకుంటున్నామని అంటున్నారు. అధికార పార్టీ నేతల తీరు కొండంత రాగం తీసి.. ఏదో రాగం పాడిన తీరుగా ఉందని అంటున్నారు. నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్‌లు ఇస్తామని చెప్పి కనీస సౌకర్యాలు లేకుండా నిర్మించి ఇస్తారా అంటూ చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధికార ప్రజా ప్రతినిధుల తీరుపై మండిపడుతున్నారు. కపట ప్రేమలు ప్రదర్శిస్తూ మా ఓట్లతో అందలమెక్కే ప్రజా ప్రతినిధులకు కనీస న్యాయం చేద్దామని లేదని నిరుపేదలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు నిరుపేదల ఇండ్లకు వచ్చి లేనిపోని కపట ప్రేమను ప్రదర్శిస్తారు తప్పా వారి కష్టాలు తీర్చే నాధుడే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నాణ్యత నమ్మకమే షైన్ క్లినిక్ లక్ష్యం



● అస్థిటిక్ మెడిసిన్, కాస్మోటిక్ సర్జన్ డాక్టర్ వేణు యాదవ్

నవతెలంగాణ-హనుమకొండ

నాణ్యత, నమ్మకంతో కూడిన సేవలందిస్తూ ప్రజల మన్ననలు పొందిన షైన్ దంత వైద్యశాల అని డాక్టర్ వేణు యాదవ్ తెలిపారు. ఆదివారం హనుమకొండ జిల్లా సుబేదారిలోని షైన్ క్లినిక్ ఫేస్ ఎయిర్ లేజర్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ జాగతి నాయకుడు దాస్యం విజయ్ భాస్కర్, కూడా చైర్మన్ సుందర్ రాజు యాదవ్ పాల్గొని ప్రారంభించారు. అనంతరం డాక్టర్ వేణు యాదవ్ మాట్లాడుతూ గత 14 సంవత్సరాలుగా వరంగల్, హనుమకొండ, కాజీపేట పట్టణవాసులందరికీ దంత వైద్యంలో అత్యాధునిక టెక్నాలజీతో ఎన్నో సేవలు అందించినట్లు ఆయన తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా దంత సమస్యలు అధికంగా ఉండడం వాటిని నివారించే ప్రక్రియలో తమ క్లినిక్ లో అన్ని రకాల వైద్య సదుపాయాలతో చికిత్స చేశామని అన్నారు. దీనిలో భాగంగానే నూతనంగా ఏర్పాటు చేసిన ముఖ సౌందర్యానికి సంబంధించి, తల వెంట్రుకలు వాటి పరిణామ ప్రక్రియ చర్మ సంబంధిత వ్యాధులను నూతన ఒరవడితో లేజర్ ట్రీట్మెంట్ ను అందుబాటులోకి తెచ్చామని దీనిని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. అతి తక్కువ ఖర్చుతో కూడిన అన్ని రకాల చికిత్సలు షైన్ క్లినిక్ లో నిష్ణాతులైన వైద్యులచే సేవలందిస్తున్నామని డాక్టర్ వేణు యాదవ్ తెలిపారు.

● ముఖానికి సంబంధించి...

బొటాక్స్ ఫిల్లర్స్, పిఆర్పి తెరపి, మైక్రో నీడ్లింగ్, టాన్ రిమూవల్, మేలాస్మా రేడియేషన్, మైక్రో డ్రీమా బేషన్, మైక్రో బ్లాడింగ్, మీసోతెరఫీ, హైడ్రా ఫేషియల్, కార్బన్ పీల్ ఫేషియల్, మేసో ప్రెషన్, వాట్స్ మోల్స్ రిమూవల్ వంటి చికిత్స అందుబాటులో ఉందని తెలిపారు.

● హేయిర్ కు సంబంధించి...

పి ఆర్ పి ఫర్ హెయిర్, మైక్రో నీడ్లింగ్, మీసోతెరపి, హెయిర్ ఫాల్ సొల్యూషన్, జిఎఫ్సి థెరపీ, డాన్ డ్రాప్ ట్రీట్మెంట్, హెయిర్ రిజిస్ట్రేషన్ వంటివి చేస్తామని అన్నారు.

● లేజర్ కి సంబంధించి...

పర్మనెంట్ హెయిర్ రెడిషన్, లేజర్ డార్క్ స్పాట్ రిమూవల్, లేజర్ స్కైస్ ప్రోస్ రేడియేషన్, లేజర్ ఫోటో రిజ్మినేషన్, లేజర్ ఫేస్ ఆఫ్ లిఫ్ట్ మెంట్ అన్ని రకాల సేవలు అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నీతూ సాగర్, డాక్టర్ ప్రతిభ, బొంగు రాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యాలను చేరుకోవాలంటే పట్టుదలతో కృషి చేయాలి



● ప్రిన్సిపాల్ వద్దుల రుక్మధర్ రెడ్డి



నవతెలంగాణ -హనుమకొండచౌరస్తా

అరుణోదయ జూనియర్ కాలేజీలో లో కాలేజీ ఫెస్టను రామారంలోని తులసి గార్డెన్లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వద్దులరుక్మధర్ రెడ్డి మాట్లాడుతూ గత 24 సంవత్సరాలు గా అరుణోదయ జూనియర్ కాలేజీని నడిపిస్తూ, ఎంతోమంది పేద విద్యార్థులను డాక్టర్లుగా, ఇంజనీర్లుగా తయారు చేయడం జరిగిందని, మా విద్యార్థులు సక్సెస్ కావడంలో, ఉపాధ్యాయుల పాత్ర అమోఘమని కొనియాడారు. ఐఐటి, జెఈఈ, నీట్, ఎంసెట్ లాంటి వివిధ కాంపిటేటివ్ ఎగ్జామ్స్ లో సత్తా చాటిన మా విద్యార్థులకు (మెడికల్ ఐఐటి నీట్ లో సీటు సాధించిన విద్యార్థులకు)ఇలా సన్మానించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. గత రెండు సంవత్సరాల నుండి రాజస్థాన్ కోట లాంటి ప్రదేశాల నుండి ప్రతి సబ్జెక్టులో విశిష్టతలైన లెక్చరర్ లతో బోధన చేపించడం మా ప్రత్యేకత అని తెలిపాడు. అదేవిధంగా భీమారం నందు బాలికలు బాలురులకు వేరు వేరుప్రత్యేక ఏసి క్యాంపస్ లో విశాలమైన ప్రదేశంలో తరగతి గదులు కలిగి ఉండి 24 సంవత్సరాలుగా ఈ పోటీ ప్రపంచం లో నెంబర్ వన్ స్థానంలో ఉంచినందుకు లెక్చరర్స్ అందర్నీ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్. సురేందర్ రెడ్డి, విజయ్ కుమార్, రాజు, లెక్చరర్స్, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియమ్మకు బహుమతిగా ఇవ్వాలి

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా



తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేజిక్కుంచుకొని తెలంగాణా ఇచ్చిన తల్లి సోనియమ్మకు బహుమతిగా ఇవ్వాలని ఏఐసిసి ఇంచార్జి రవీంద్ర ఉత్తమ్ రావు దళ్వి అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ నాయకులతో సమీక్షా సమావేశంలో ఏఐసిసి ఇంచార్జి రవీంద్ర ఉత్తమ్ రావు దళ్వి.హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నేడు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి అధ్యక్షతన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ విస్తృత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో డివిజన్ అధ్యక్షులు, బూత్ కమిటీ అధ్యక్షులు మరియు డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులూ పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐసిసి అబ్జర్వర్, వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి రవీంద్ర ఉత్తమ్ రావు దళ్వి హాజరై డివిజన్ అధ్యక్షులు ముఖ్య నాయకులతో విడివిడిగా మాట్లాడడం జరిగింది.ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి రవీంద్ర ఉత్తమ్ రావు దళ్వి మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు ఎలా అదుకుందో ఇప్పుడు బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజలకు ఏం సంక్షేమ పథకాలు అందించిందో ప్రజలకు వివరించాలని ఎన్నికలకు ముందు బిఆర్ఎస్ పార్టీ హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే వాటిని తుంగలో తొక్కింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రభుత్వం రాగానే మాహలక్ష్మి, రైతు భరోసా, గహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం మరియు చేయూత ఈ 6 గ్యారంటీ స్కీం లను తక్షణమే అమలు చేస్తామని చెప్పారు. అందులో భాగంగా వరంగల్ పశ్చిమలోని ప్రతి డివిజన్ లో ఇంటింటికి తిరుగుతూ ఈ స్కీమ్ లను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రజలకు వివరించాలని చెప్పడం జరిగింది. తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేజిక్కుంచుకొని తెలంగాణా ఇచ్చిన తల్లి సోనియమ్మకు బహుమతిగా ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షురాలు బి.శోభారాణి, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, ఏఐసిసి ఎస్.సి. డిపార్టుమెంటు నేషనల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ పులి అనిల్ కుమార్, పశ్చిమ నియోజకవర్గ ముఖ్య నాయకులూ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీ పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని మైలారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు బైరి విష్ణువర్ధన్ రెడ్డి సతీమణి వాణి అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించింది. ఆదివారం ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి సందర్శించి ఆమె చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

సాఫ్ట్‌బాల్ పోటీలకు జడ్పిహెచ్ఎస్ మళ్ళీకుదుర్ల విద్యార్థినిల ఎంపిక

నవతెలంగాణ-వేలేరు



రాష్ట్రస్థాయి సాఫ్బాల్ పోటీలకు జడ్పిహెచ్ఎస్ మళ్ళీకుదుర్ల విద్యార్థినిలు కె.శ్రావణి, ఎం.సాత్విక, కె.శ్వేతలు ఎం పికైనట్లు హెచ్ ఎం కె.జయ సాగర్ తెలిపారు. ఈ సందర్భంగా జయ సాగర్, పిఇటి సుమలత మాట్లాడుతూ ఇటీవల హన్మ కొండ జిల్లా సాఫ్బాల్ సెక్రెటరీ రాజేంద్రన్ ఆధ్వర్యంలో జరిగిన సాఫ్బాల్ మహిళల సీనియర్స్ సెలక్షన్స్ లో జడ్పిహెచ్ఎస్ మల్లికుదుర్ల విద్యార్థులు పాల్గొని మంచి ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి సాఫ్బాల్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈనెల 15,16వ తేదీలలో కేయూలో జరిగే రాష్ట్రస్థాయి సీనియర్ మహిళల సాఫ్బాల్ పోటీల్లో జిల్లా తరపున ఈ ముగ్గురు విద్యార్థులు పాల్గొననున్నారన్నారు. జడ్పిటిసి చార సరిత, సర్పంచ్ గోదల రాజిరెడ్డి, ఎంపిటిసి బాల్య వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ గోవింద సురేష్ వ్యాయామ ఉపాధ్యాయుని ఎ.సుమలతని ఎంపికైన విద్యార్థి నీలను అభినందించారు.

మైకో కంపెనీ రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

నవతెలంగాణ-నడికుడ



మండలంలోని పలు గ్రామాలకు చెందిన 50 నుండి 60 మంది రైతులు పరకాల లోని అయ్యప్ప ట్రేడర్స్ లో మైకో కంపెనీ సుహాసిని విత్తనాలు కొనుగోలు చేసి 150 నుండి 180 ఎకరాల వరకు సాగు చేశారు. మొక్క నాటిన నుండి 50 రోజుల వరకు ఎలాంటి ఎదుగుదల లేకపోవడం మొక్కలకు తల్లి వేరు లేకుండా పిల్లవేర్లతో ఉండడంతో వేరు బలం లేక మొక్కలలో ఎదుగుదల లేకపోవడంతో రైతులు ఆందోళన చెంది విత్తనాలు ఇచ్చినటువంటి అయ్యప్ప ట్రేడర్స్ కి వెళ్లి రైతులు మొర పెట్టుకోవడంతో ఆ ఓనరు పంటను పరిశీలించమని ఒక గుమాస్తాను పంపించారు. మైకో కంపెనీ వారికి ఎన్ని సార్లు ఫోన్ చేసినా స్పందించడం లేదు. కాబట్టి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని పత్రిక ముఖంగా మైకో కంపెనీ వారిని కోరుతున్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. నకిలీ విత్తనాలు అమ్ముతూ రైతులను మోసం చేస్తున్న కంపెనీలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రైతులు సంబంధిత అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో పంట నష్టపోయిన రైతులు కొక్కిరాల శ్రీధర్ రావు, ఊర రవీందర్రావు, ఊర సతీష్ రావు, ఊర శ్రీనివాసరావు, కోక్కిరాల ప్రకాష్ రావు, కొక్కిరాల శ్రీనాథరావు, కొక్కిరాల కిరణ్ రావు, సుమన్ రావు, జాల చేరాలు, మొర్రి ఐలయ్య, ఊర రవీందర్ రావు, సంఘాని వేణు, కుమార్, (ధర్మారం) రాజారామ్ రైతులు పాల్గొన్నారు.

కేయూ విద్యార్థి జేఏసీ నాయకులపై దాడి పిరికిపందల చర్య

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా



ప్రవళిక అంతిమయాత్ర యాత్ర లో పాల్గొన్న కె.యూ విద్యార్థి జె.ఏ.సి నాయకులపై దాడి హేయమైన చర్య.ఇది పిరికిపందల చర్య అనితీవ్రంగా ఖండిస్తున్నామని కెయు జెఏసీ జాక్ కన్వీనర్ తిరుపతియాదవ్, బొట్ల మనోహర్‌లు అన్నారు. ఆదివారం హనుమకొండలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ, గ్రూప్-1 పేపర్ రెండు సార్లు రద్దు, గ్రూప్-2 పేపర్ వాయిదా వల్ల నిరాశకు లోనై ఆత్మహత్య చేసుకున్న నిరుద్యోగ విద్యార్థి ప్రవళిక కుటుంబానికి న్యాయం చేయాలని వారి స్వగ్రామం లో శాంతియుతంగా నిరసన తెలియచేస్తున్న కె.యూ జె.ఏ.సి నేతలపై బీఆర్ఎస్ గుండాల దాడి హేయమైన చర్య పిరికిపందల చర్య గా భావిస్తున్నామన్నారు. .కే యూ జేఏసీ నేతలపై దాడి చేసిన బిక్కజి పల్లి గ్రామ సర్పంచ్, ఎంపీపి కటా భద్రయ్య లపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని తెలంగాణ ఉద్యమంలో ఆత్మార్పణం చేసుకున్న యువకులు,విద్యార్థుల అంతిమయాత్ర లో పాల్గొన్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నేడు ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఆత్మహత్య చేసుకున్న ప్రవళిక అంతిమయాత్ర లో ఎందుకు పాల్గొనలేదన్నారు. అలాగే వారి కుటుంబాన్ని ఎందుకు పరిమర్శించలేదు దీనికి ఆయన సమాధానం చెప్పాలన్నారు. రెండు నెలల్లో జరిగే ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వానికి కేసీఆర్ పార్టీకి విద్యార్థి నిరుద్యోగులు తగిన బుద్ధి చెప్పి పార్టీ ని భూస్థాపితం చేసి ఓడించి తీరుతామన్నారు. ఈ కార్యక్రమంలో కే.యూ జే.ఏ.సీ చైర్మన్ ఇట్టబోయిన తిరుపతి యాదవ్ కే.యు జేఏసీ నేతలు వలీ ఉల ఖాద్రీ, మేడ రంజిత్ ఇడంపాక విజయ కన్నా, మొగిలి వెంకట్ రెడ్డి పి.డి.యస్.యూబొట్ల మనోహర్(బి.యస్.ఫ్) బంధిగా రాకేష్ఎన్.యస్.యూ.ఐ అరగంటి నాగరాజుబి.సి విద్యార్థి సంఘం) జగన్ వేణు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో మొదట ఓడిపోయేది ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి..

● మాజీ ఎమ్మెల్యే మొలుగూరి

నవతెలంగాణ- ఆత్మకూరు

దాడులు దౌర్జన్యాలు చేస్తున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఓటమిలో తెలంగాణ రాష్ట్రంలో నే మొదటి అభ్యర్థి అవుతారని పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి అన్నారు.ఆదివారం ఆత్మకూరు మండలం జిఎస్ఆర్ గార్డెన్ లో బీజేపీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండు పర్యాయాలు అధికారం ఇస్తే ప్రజలకు దళిత బంధు,డబుల్ బెడ్రూములు నిరుపేదలకు పింఛన్లు అందివ్వకుండా..అధికార దురాంకారముతో ప్రజలపై దాడులు, దౌర్జన్యాలు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్న సెట్టింగ్ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పతనం మొదలైందన్నారు. పరకాల గడ్డ ప్రజలు పోరాట చరిత్ర కలిగిన ప్రజలని ఇప్పటికే ఏ గ్రామం పోయిన చల్లా ధర్మారెడ్డిని నిలదీస్తూ తరిమితరిమి కొడుతున్నారని నీ దౌర్జన్యాలను భరించేందుకు ప్రజలు ఇక సిద్ధంగా లేరన్నారు. అనంతరం బిజెపి రాష్ట్ర ముఖ్య నాయకులు డా. పగడాల కాళీ ప్రసాద్ మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలో గోరంత అభివృద్ధి చేసి కాంట్రాక్టర్ అవతారమెత్తి కొండంత దోపిడీ చేసిన సిట్టింగ్ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అవినీతి అక్రమాలు ప్రజలకు తెలిసిపోయాయన్నారు. బినామీ పేర్లతో ప్రభుత్వ భూములను కబ్జాలు చేసి చెరువులలోని మట్టిని అమ్ముకున్న దొంగ చల్లా ధర్మారెడ్డి అని విరుచుకుపడ్డారు. ఊరుకొక డబుల్ బెడ్రూమ్,ఊరికి ఒక ఉద్యోగం కూడా ఇవ్వని చల్లా ధర్మారెడ్డిని గ్రామాలకు వస్తే నిలదీసి ఉరికించండి అని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి,ఆర్టిఐ యాక్ట్ జిల్లా కన్వీనర్ శ్రవణ్,ఓబీసీ జిల్లా కార్యదర్శి రవి,కిసాన్ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ బుచ్చిరెడ్డి, బీజేవైఎం కో కన్వీనర్ సాయికష్ణ, మండల ఉపాధ్యక్షులు గట్టు వేణు, రవీందర్,మండల కార్యదర్శులు శివప్రసాద్, రాంబాబు,నన్నేబోయిన రమేష్,బయ్య పైడి,బీజేవైఎం మండల అధ్యక్షులు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి,పోగుల యాదగిరి,కొన్నె రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు ముగిసే వరకు ప్రజావాణి రద్దు



- కలెక్టర్ శివలింగయ్య

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలు ముగిసే వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 9న ఎన్నికల షెడ్యూల్ వచ్చిన తరువాత ఎన్నికల ప్రవర్తన నియమావళి డిసెంబర్ 5 వరకు అమలులో ఉంటుందని, జిల్లాలోని ఉద్యోగులంతా ఎన్నికల విధుల్లో నిమగ్నమైనందున వారు అందుబాటులో ఉండని కారణంగా ప్రజలకు ఇబ్బంది కలుగకూడదనే ప్రజావాణిని రద్దు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల కౌంటింగ్ అనంతరం ప్రజావాణి యధావిధిగా కొనసాగుతుందని ఆ ప్రకటనలో కలెక్టర్ శివలింగయ్య తెలిపారు.

ప్రచారంలో యువతను కలుపుకు పోవాలి : కాంగ్రెస్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం యువతను కూడా కలుపుకు పోవాలని యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఆదివారం జిల్లా పార్టీ కార్యాలయంలో జనగామ మండలం వివిధ గ్రామాలకు చెందిన యువజన కాంగ్రెస్ నాయకులతో సమావేశం నిర్వహించారు. అందరు ఐక్యతతో పని చేసి పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, ఉప సర్పంచ్‌లు అనిల్, కూరాకుల నాగరాజు, బన్సీలాల్, నిఖిల్ గౌడ్, మోహన్, బిక్షపతి, అశోక్, ప్రకాశ్, రాజిరెడ్డి పాల్గొన్నారు.

లక్ష్మయ్య వెంట నడిచేదెవరు..?

- ఆసక్తి చూపని అనుచరులు
- శ్రేణులను హైదరాబాద్‌కు పిలిపించుకున్న పొన్నాల

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కాంగ్రెస్ పార్టీలో నాలుగున్న దశాబ్దాలకు పైగా సుదీర్ఘకాలంగా ఓ వెలుగు వెలిగిన మాజీ టిపిసిసి అధ్యక్షులు, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య వెంట బీఆర్ఎస్‌లోకి వెళ్ళేదెవరనే విషయంలో స్థానికంగా ఆసక్తికరమైన చర్చ సాగుతోంది. ఆయన వెంట ఎవరు వెళ్ళేందుకు ఉత్సాహం చూపించడం లేదని తెలుస్తుంది. ఆయన అందిరిని పేరు పేరున ఫోన్‌లు చేసి అడుగుతున్నా అనుచరుల నుండి పెద్దగా స్పందన రావడం లేదు. కాంగ్రెస్ పార్టీలో ఇప్పటికే వర్గపోరులో సతమతమై ఉన్న కార్యకర్తలు అక్కడ మాత్రం ఇంత కంటే భిన్నమైన వాతావరణం ఉంటుందా అనే ఉద్దేశంతో పొన్నాల ఫోన్‌కు అంతగా స్పందన ఉండడం లేదని చెబుతున్నారు. నేడు జనగామలో జరిగే ముఖ్యమంత్రి కేసిఆర్ ఎన్నికల సభలో పొన్నాల లక్ష్మయ్య బీఆర్ఎస్‌లోకి వెళ్తున్న విషయం తెలిసిందే. పిసిసి మాజీ అధ్యక్షులుగా, మంత్రిగా ఓ వెలుగు వెలిగిన లక్ష్మయ్య వెంట అనుచరులు భారీగానే తరలి వస్తారనే అంచనాలు తలకిందులవుతున్నాయి. కాంగ్రెస్ పార్టీలో ఆయన చలువ వల్ల ఎదిగిన వారు చాలా మందే ఉన్నారు. ప్రజా ప్రతినిధులుగా, మార్కెట్ చైర్మెన్‌లుగా పని చేసిన వారు, ఎంపిపిలు, జెడ్పీటిసిలు, సర్పంచ్‌లుగా ఎన్నికైన వారు చాలా మందే ఉన్నప్పటికీ ఆయన వెంట నడిచేందుకు మాత్రం పొన్నాల ఆశించిన స్థాయిలో ముందుకు రావడం లేదని తెలుస్తుంది. ఆదివారం పొన్నాల చేసిన ఫోన్‌లకు కొంది మంది మాత్రమే స్పందించి హైదరాబాద్‌లోని ఆయన నివాసాని వెళ్ళి కలిశారు. అది కూడా డజన్ మంది వరకు ఉందని, ఇంత కాలం ఆయన నాయకత్వంలో పని చేశాం, కాబట్టి పొన్నాల పై ఉన్న గౌరవంతో వెళ్ళి కలిసి వచ్చామని చెబుతున్నారు.

తలకిందులవుతున్న బీఆర్ఎస్ అంచనాలు ...

పొన్నాల లక్ష్మయ్య రాకతో భారీగా ఆయన అనుచరులు బిఆర్ఎస్‌లో చేరుతారనే ఆ పార్టీ అధిష్టానం అంచనాలు తలకిందులవుతున్నాయి.మాజీ మంత్రిగా,మాజీ టిపిసిసి అధ్యక్షులుగా, 8 సార్లు జనగామ నియోజకవర్గం నుండి పోటీ చేసి 4 పర్యాయాలు గెలుపొంది. నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి క్యాబినెట్‌లో మత్స్య శాఖ మంత్రిగా, వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జలయజ్ఞం కార్యక్రమంలో భారీ నీటిపారుదల శాఖ మంత్రిగా కీలంగా వ్యవహరించి, ఆయన మరణానంతరం కొణిజేటి రోశయ్య, కిరణ్‌కుమార్‌రెడ్డి మంత్రి వర్గాల్లో కేబినెట్ హోదాలో పని చేసినందున పొన్నాల లక్ష్మయ్య వెంట జనగామ నుండి భారీగా సంఖ్యలో ఆయన అనుచరులు బిఆర్ఎస్‌లోకి వచ్చి చేరుతారనే ఆ పార్టీ అధిష్టానం అంచనాలు తప్పుతున్నాయి. చేరికలను బట్టే బిఆర్ఎస్‌లో పొన్నాలకు గుర్తింపు ఉండే అవకాశాలున్నందున ఆయన వెంట నడిచేందుకు అనుచరగణం నుండి ఆశించిన స్పందన లేకపోవడం గమనార్హం.

సీఎం కేసీఆర్‌ను కలిసిన పొన్నాల దంపతులు



టిపిసిసి మాజీ అధ్యక్షులు, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ఆదివారం హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావును మర్యాద పూర్వకంగా కలిశారు. శనివారం కేటిఆర్ పొన్నాల ఇంటికి వెళ్ళి ఆయనను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించిన విషయం తెలిసిందే. ముఖ్యమంత్రితో సమావేశం అనంతరం తన నిర్ణయాన్ని ప్రకటిస్తానని పొన్నాల కేటిఆర్‌కు చెప్పారు. నేడు జనగామలో ముఖ్యమంత్రి కేసిఆర్ నిర్వహించే ఎన్నికల బహిరంగ సభలో పొన్నాల లక్ష్మయ్య బీఆర్ఎస్‌లో చేరుతున్నారు.

నియోజకవర్గమంతా అదే స్పందన...

జనగామ నియోజకవర్గంలో జనగామ పట్టణంతో పాటు మండలం, నర్మెట, బచ్చన్నపేట, మద్దూరు, దూల్మిట్ట, చేర్యాల, కొమురవెల్లి మండలాలలున్నాయి. 8 మండలాల నుండి కూడా ఆశించిన మేరకు ఆయన అనుచరులు ఆయన వెంట బీఆర్ఎస్‌లోకి వెళ్ళేందుకు విముఖతను వ్యక్తం చేస్తున్నారు.

చాలా చోట్ల ఈ విషయాన్ని బహిరంగంగానే చెబుతున్నారు. తాము పొన్నాల లక్ష్మయ్య కంటే ముందు నుండి కాంగ్రెస్ పార్టీలో ఉన్నామని, ఎవరి వెంట వెళ్ళమని, కాంగ్రెస్‌లోనే ఉంటా మని ప్రస్తుతం మహిళా విభాగానికి చెందిన ఓ నేత, మాజీ ప్రజాప్రతినిధి తేల్చి చె ప్పారు. 8 మండలాల వ్యాప్తంగా ఆదివారం ప్రగతి భవన్‌కు వెళ్ళే మందు పొన్నాల లక్ష్మయ్యను కలిసేందుకు కొంత మంది హైదరాబాద్‌కు వెళ్ళారు. పొన్నాల వెంట భారీ చేరికలుంటే ఆయన ఆశించన మేరకు బీఆర్ఎస్ అధిష్టానం నుండి స్పందన ఉంటుందని విశ్లేషకులు చెబుతున్నారు. నేడు బిఆర్ఎస్‌లో చేరుతున్న పొన్నాల లక్ష్మయ్య వెంట ఎంత మంది చేరు తారనే విషయం నేటితో తేలిపోనుంది.

నవాబుపేట కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-లింగాలగణపురం



మండలం నవాబుపేట గ్రామంలో నూతన గ్రామ కమిటీని స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపూర్ ఇందిరా ఆదేశాల మేరకు ఆదివారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు, కొల్లూరి శివకుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కీసర దిలీప్ రెడ్డి, అసెంబ్లీ అసెంబ్లీ ప్రెసిడెంట్ బసవ గాని అనిల్ గౌడ్, మండల యూత్ అధ్యక్షుడు చిటకూర్ సంపత్ ఆదేశాల మేరకు నూతన కమిటీని లింగాలఘనపూర్ మండల కోఆర్డినేటర్ బూడిద సదానందం గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. గ్రామ శాఖ అధ్యక్షులుగా రంపే రాజు, యూత్ గ్రామ శాఖ అధ్యక్షునిగా పిల్లి అనిల్‌ను ఏకగ్రీవంగాఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సీనియర్, యువజన నాయకులు పాల్గొన్నారు

దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాలు


నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలంలోని నెల్లుట్ల హనుమాన్ దేవాలయంలో దుర్గమ్మ వారి శరన్నవరాత్రులు ఆదివారం నెల్లుట్ల పురోహితులు త్రిపురారి మనోహర్ శర్మ, వేదపండితులు దత్తు శర్మ ఆధ్వర్యంలో ప్రారంభం అయ్యాయి. ఈ కార్యక్రమంలో బిజేపి మండల అధ్యక్షులు గొరిగే సంపత్, తుపాకుల వెంకటేష్,అలుగోజు రాజు, సతీష్,పేరబోయిన మహేష్, మోటికే కృష్ణ, శ్రీను, మొటికే ఐలయ్య, వార్డ్ మెంబర్ సుజాత నర్సింహులు పాల్గొన్నారు.ఈ నవరాత్రులలో ప్రతిరోజు హోమాలు, కుంకుమార్చనలు మరియు ఒక రోజు శివపార్వతుల కళ్యాణం నిర్వహించడం జరుగుతుంది. ఇందులో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా పాల్గొని అమ్మవారి కృపకు ప్రతి ఒక్కరూ పాత్రులు కాగలరని నిర్వహకులు తెలిపారు.మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు ఏర్పాటు శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వేదపండితులు ఉమామహేశ్వరశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో ప్రజలలోకి

నవతెలంగాణ-లింగాలఘనపురం



బీఆర్ఎస్ పార్టీ అధినేత సిఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన మేనిఫెస్టో పథకాలు ప్రజలలోకి తీజసుకపోవాలని ఎంపిపి చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని ఎమ్మెల్సీ,స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి సూచన మేరకు కుందారం, కిష్టగూడెం, చీటూరు గ్రామాలలో ఆయా గ్రామశాఖ వారి ఆధ్వర్యంలో క్లస్టర్ ఇంచార్జ్‌లు, మాజీ జెడ్పీటీసీ గంగసాని రంజిత్ రెడ్డి, వంగ నాగరాజు, మాజీ ఎంపీటీసీ ఉప్పల మధు, అంతగల్ల రాంచందర్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ ఆగారెడ్డి అధ్యక్షతన ఆయా గ్రామాలకు సంబంధించిన బూత్ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది.

అనారోగ్యంతో సీపీఎం నాయకురాలు మృతి

- ఎర్రజెండా కప్పి నివాళులర్పించిన సీపీఎం నాయకులు

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

పాలకుర్తి మండలంలోని మంచుప్పుల గ్రామానికి చెందిన కాకర్ల వెంకటమ్మ అనారోగ్యంతో మృతిచెందగా ఆదివారం సీపీఎం ఆధ్వర్యంలో ఆమె మృత దేహంపై మీద ఎర్రజెండా కప్పి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజులు పాల్గొని మాట్లాడుతూ వెంకటమ్మ మరణించడం చాలా బాధాకరమని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మంచుప్పుల భూ పోరాటంలో వారు కీలక పాత్ర పోషించారని వారి పాత్ర మరువలేనిదన్నారు. సీపీఎం నాయకులు ప్రజా ఉద్యమ నాయకులు కార్యకర్తలను ఆప్యాయంగా పలకరించి. ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించాలని ప్రోత్సహించేదని, ముఖ్యంగా మంచిపుల గ్రామంలో వారి కుమారులను భూ పోరాటం, పెత్తందారీ విధానాలకు వ్యతిరేకంగా అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తూ ఉంటే ఏనాడు కొడుకులకు అడ్డు చెప్పలేదని కొడుకులను మరింతగా ప్రోత్సహించిందని, అలాంటి మాతమూర్తి మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు తూటి దేవదానం, మండల నాయకులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, కెవిపిఎస్ జిల్లా నాయకులు గడ్డం యాదగిరి, సిపిఎం శాఖ కార్యదర్శి కాకర్ల బాబు, కాకర్ల పద్మ, నందు, డి.సోమన్న, సోమనరసయ్య, వారి కుమారులు కాకర్ల రమేష్, కాకర్ల బాబు, లక్ష్మి, సోమయ్యతో పాటు వారి కుటుంబ సభ్యులు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.



సీఎం ఆశీర్వాద సభకు ఏర్పాట్లు పూర్తి

ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి

నవతెలంగాణ-జనగామ

నేడు సోమవారం జనగామ నియోజకవర్గ కేంద్రం (జనగామ పట్టణం) లో నిర్వహించు ముఖ్యమంత్రి ప్రజా ఆశీర్వాద సభ నిర్వహణ ఏర్పాట్లు పూర్తయినట్లు ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. సభ ఏర్పాట్లను ఆయన ఈ సందర్భంగా పరిశీలించి మాట్లాడారు. సోమవారం నిర్వహించే సీఎం కేసీఆర్ బహిరంగ సభకు ఏర్పాట్లు చురుకుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. లక్షమందికి పైగా వచ్చిన ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. 16వ తేదీన జనగామ నియోజకవర్గంలోని ఎనిమిది మండలాలు రెండు మున్సిపాలిటీల నుండి లక్షకు పైగా జనం తరలించేందుకు పార్టీ కార్యకర్తలు కృషి చేస్తున్నారన్నారు. సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు జనగామ పట్టణం అంబేద్కర్ చౌరస్తా నుంచి బైక్ ర్యాలీతోపాటు కళా బృందాల కళారూపాలు మహిళలు ఆటలో ప్రదర్శన తదితర కార్యక్రమాలతో ర్యాలీ ఉంటుందన్నారు.మధ్యాహ్నం రెండు గంటలకు ముఖ్యమంత్రి కెసిఆర్ సభాస్థలికి చేరుకుంటారన్నారు. జర్మన్ స్ట్రక్చర్‌లో సభ ఏర్పాట్లను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లాలో ఎన్నికల్లో మొట్టమొదటిసారిగా నిర్వహించు ఆశీర్వాద సభ చరిత్రలో నిలిచిపోయేలా ఉంటుందన్నారు. అందుకు ప్రజలు పార్టీ కార్యకర్తలు పూర్తిస్థాయిలో సహకరిస్తున్నారని తెలిపారు.

బీఫామ్ అందుకున్న పల్లా రాజేశ్వర్ రెడ్డి

2023 నవంబర్‌లో నిర్వహించనున్నశాసనసభ ఎన్నికలకు గాను టీఆర్ఎస్ జనగామ అభ్యర్థి పళ్ళ రాజేశ్వర్ రెడ్డి కిముఖ్యమంత్రి కేసీఆర్ పార్టీ బీఫాం ను అందజేశారు. ఈ మేరకు సోమవారం హైదరాబాదులో పార్టీ బీఫామ్ అందుకున్న విషయం తెలుసుకో తెలుసుకున్న జనగామ నియోజకవర్గ కార్యకర్తలు పళ్ళ రాజేశ్వర్‌రెడ్డి అభిమానులు టపాకాయలు పేల్చి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లాలో టిఆర్ఎస్ పార్టీ టికెట్ చివరికి ఖరారు అయినప్పటికీ బీఫామ్ మాత్రం ఫస్ట్ దక్కింది.ఉమ్మడి జిల్లాలోని 12 నియోజకవర్గాల్లో స్టేషన్‌గన్పూర్ నుంచి కడియం శ్రీహరి, జనగామ నియోజకవర్గానికి పల్లా రాజేశ్వర్ రెడ్డి, ములుగుకు బడే నాగజ్యోతిలను నూతనంగా ఖరారు చేశారు. మిగిలిన స్థానాలలో సిట్టింగ్ ఎమ్మెల్యేలకే టికెట్ కేటాయించడం జరిగింది. ఆదివారం హైదరాబాదులో సీఎం కేసీఆర్ 51 మందికి బీఫాంలు అందజేయగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో బీఫామ్ అందుకున్న ఏకైక వ్యక్తి పల్లా రాజేశ్వర్ రెడ్డి కావడం ప్రాధాన్యత సంతరించుకుంది.పల్లా రాజేశ్వర్ రెడ్డి పార్టీ బీఫామ్ అందుకోవడంతో టిఆర్ఎస్ పార్టీ జనగామ నియోజకవర్గ నాయకులు శ్రేణులు ఆనందాన్ని వ్యక్తపరుస్తున్నారు. ఎలాగైనా అధిక మెజార్టీతో పల్లా రాజేశ్వర్ రెడ్డిని గెలిపించుకుంటామని పార్టీ శ్రేణులు కృత నిచ్చయంతో చెబుతున్నారు.

బీఆర్ఎస్ మేనిఫెస్టోలో ఉద్యోగ కార్మికుల ప్రాస్తావనేది..?

సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు

నవతెలంగాణ-జనగామ



తెలంగాణ రాష్ట్ర శాసనసభకు జరగబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యోగ కార్మికుల అసంఘటిత రంగ కార్మికుల ప్రాస్తావనే లేకపోవడం సిగ్గుచేటని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు మండిపడ్డారు. ఆదివారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశం బి.వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాపర్తి రాజు పాల్గొని మాట్లాడుతూ బిఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలు విశ్వసించరన్నారు. ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయని బిఆర్ఎస్‌కు ఓటమి భయంతోనే మోసపూరిత హామీలు ఇస్తున్నట్లు కనబడుతుంది అన్నారు. గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చని బిఆర్ఎస్‌ను ఓడించేందుకు కార్మిక వర్గం సిద్ధం కావాలి అని పిలుపునిచ్చారు.గత ఎన్నికల్లో దళితులకు మూడు ఎకరాల భూమి, ఇంటికో ఉద్యోగం డబల్ బెడ్ రూమ్ స్కీం, కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల పర్మినెంట్ ఇలాంటి వాగ్దానాలన్నీ అటకేక్కాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కార్మిక వర్గం తమ హక్కుల సాధన కోసం ఉద్యమిస్తుందన్నారన్నారు. 34 రోజులు సమ్మె చేసిన గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను డిమాండ్లను పరిష్కరించలేదని మండిపడ్డారు. మున్సిపల్ కార్మికులు ఆశా అంగన్వాడీ మధ్యాహ్న భోజనం కార్మికులు, కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ అన్ని రంగాల ఉద్యోగ కార్మికులు లక్షలాదిమంది వేతనాలు పెంపు ఉద్యోగ భద్రత పర్మినెంట్ సమాన పనికి సమాన వేతనం కావాలని పోరాడుతున్నారని తెలిపారు. అసంఘటిత రంగ కార్మికులకు, హామాలి, బిల్డింగ్ కార్మికులు, ట్రాన్స్పోర్ట్ రంగ కార్మికులు సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహించారని ఈ సందర్భంగా అనేక డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయిన టిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని గుర్తు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో కార్మిక వర్గం బిఆర్ఎస్‌ను బిజెపిని ఓడించేందుకు సన్నద్ధం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఎన్నికల మేనిఫెస్టోలో కార్మిక వర్గం గురించి ప్రస్తావన చేయని పార్టీలను చిత్తుచిత్తుగా ఓడించాలన్నారు. సమావేశంలో యూనియన్ జిల్లా నాయకులు రామచంద్రం, జి.లాజర్, రామచంద్రం, యాకన్న, సోమన్న, బి.రాజు, యాదగిరి పాల్గొన్నారు.

బెల్ట్ షాపులు, నాటు సారా కేంద్రాలపై పోలీసుల దాడులు









నవతెలంగాణ-గార్ల

బెల్టు షాపులు, నాటు సారా తయారీ కేంద్రాలపై పోలీసులు దాడులు నిర్వహించి మద్యం సీసాలు, నాటు సారాను సీజ్ చేసిన ఘటనలు ఆదివారం మండలంలో చోటు చేసుకున్నాయి. ఎస్సై బానోత్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చిన్న కిష్టాపురం తండాలో ఓ కిరణా షాపులో నిబంధనలకు విరుద్ధంగా అమ్మకానికి నిల్వ ఉంచిన మద్యం సీసాలను సీజ్ చేసి అమ్మకందారులు గంగావత్ రాజేశ్వరి పై కేసు నమోదు చేశారు.

నాటు సారా కేంద్రాలపై దాడులు

మండలంలోని అంజనాపురం గ్రామంలోని కేసీఆర్ కాలనీలో నాటు సారా తయారీ కేంద్రాలపై పోలీసులు దాడులు నిర్వహించి 10 లీటర్ల నాటు సారా,250 లీటర్ల బెల్లం పానకాన్ని స్వాధీనం చేసుకుని ధ్వంసం చేశారు.అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో అక్రమ మద్యం కలిగి ఉంటే చట్టపరమైన చర్యలు చేపడతామని హెచ్చరించారు. ఈ దాడులలో పోలీసు సిబ్బంది శ్యామ్,మంగిలాల్,హోం గార్డ్ రాము తదితరులు ఉన్నారు.

90 వేల విలువచేసే మద్యం స్వాధీనం

పెద్దవంగర : బెల్ట్‌షాపులో అక్రమంగా మద్యం విక్రయాలు జరుపుతుంటే ఆదివారం పోలీసులు పట్టుకుని సీజ్ చేశారు. ఎస్సై రాజు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కిష్టు తండాకు చెందిన నూనావత్ జ్యోతి అక్రమంగా మద్యం విక్రయాలు సాగిస్తుంది. విశ్వసనీయ సమాచారం మేరకు తండాలో పోలీసులు సోదాలు నిర్వహించారు. దీంతో సుమారు 90 వేల విలువ చేసే మద్యం బాటిళ్ళ పట్టుబడ్డాయి. మద్యం బాటిళ్ల స్వాధీనం చేసుకుని, జ్యోతి పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

గుడుంబా స్థావరాలు పై పోలీసులు తనిఖీలు

నరసింహులపేట : మండల కేంద్రంలోని శివారులో గుట్టలలో గుడుంబా స్థావరాలపై తనిఖీలు చేయగా 20 లీటర్ల గుడాంబాన్ని స్వాధీనం చేసుకున్నట్లు స్థానిక ఎస్సై సతీష్ తెలిపారు. ఎవరైనా నల్ల బెల్లం పట్టిక, బెల్ట్ షాపులలో అక్రమంగా మద్యంఅమ్మిన వారిపై కఠిన చర్యలు తప్పవని, గ్రామాలలో నల్ల బెల్లం సప్లై చేస్తున్న వారి వివరాలు పోలీస్ సిబ్బందికి సమాచారం అందించాలని మండల ప్రజలను ఆయన కోరారు.

నేటి ప్రజావాణి రద్దు : జిల్లా కలెక్టర్ కె.శశాంక

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ముందస్తు చర్యలలో భాగంగా అధికారులందరు ఎన్నికల విధులలో సమాయత్తం అయి ఉన్నందున నేడు సోమవారం16వ తేదీన జరిగే ప్రజావాణిని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ కె.శశాంక ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రజలు దరఖాస్తు ఇవ్వడానికి రావద్దని జిల్లా కలెక్టర్ సూచించారు.

సంబండవర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ మేనిఫెస్టో

- జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి

నవతెలంగాణ-లింగాలఘనపురం



సంబండవర్గాల సంక్షేమమే - పేదింటి మహిళలకు లబ్ది చేకూరే విధంగా పెద్ద పీట బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో అని, అద్భుత మెజారిటీతో పార్టీ అభ్యర్థి కడియం శ్రీహరిని గెలిపిద్దామని జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలో పలు గ్రామాలలో పర్యటించారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కెసిఆర్ విడుదల చేసిన మేనిఫెస్టో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు, ప్రజలకు మరింత చేరువగా ఉంది అన్నారు. వనపర్తి, నెలపొగుల, వడ్డీచర్ల, కొత్తపల్లి, నవాబుపేట, పటేలు గుడెం మొత్తంగా 11 బూత్ కమిటీలు వేయగా గ్రామగ్రామాన పార్టీ బూత్ కమిటీల ఏర్పాటుతో కడియం గెలుపు కోసం బూత్ స్థాయి నాయకత్వం కృషి చేయాలని కోరారు. వారితో పాటుగా జిల్లా నాయకులు బొల్లంపల్లి నాగేందర్, సర్పంచ్‌లు దూసరి గణపతి, ఉంగరాల శ్రీదర్, కడారి కృష్ణా, బూడిద జయ రాజేశ్వర్, దేవేంద్ర మోహన్ రెడ్డి, ఎంపీటీసీలు గోలి రాజిరెడ్డి, తీగల సిద్దుగౌడ్, మాజీ ఎంపీపీ బోయినీ రాజు, గంగధర్, సోమనర్సయ్య, వట్టిపల్లి సంపత్, ఆయా గ్రామ శాఖ అధ్యక్షులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీపీని కలిసి జనగామ కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య ఆదివారం వరంగల్ నూతన పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝాను మర్యాద పూర్వకంగా కలిసారు. పోలీస్ అతిథి గృహంలో సిపిని కలిసిన కలెక్టర్ పూల బోకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఇందిర పేరు ప్రకటనతో కాంగ్రెస్‌లో హర్షం

నవతెలంగాణ-రఘునాథపల్లి

టిపిసిసి సభ్యురాలు, స్టేషన్‌ఘన్‌పూర్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి సింగపురం ఇందిరకు మొదటి జాబితాలోనే టికెట్ రావడంతో ఆ పార్టీలో సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. కాంగ్రెస్ అధిష్టానం ఆదివారం ప్రకటించిన జాబితాలో ఇందిరకు స్థానం కల్పించిన విషయం తెలిసిందే. ఎస్సీ రిజర్వు నియోజకవర్గమైన స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్‌లో టికెట్ కోసం డాక్టర్ బొల్లేపల్లి కృష్ణ, పోలీస్ అధికారి దొమ్మాటి సాంబయ్య, కడారు నాగేశ్వర్‌రావు, ప్రభాకర్‌రావు, చింత స్వామి తదితర ఆరుగురు వ్యక్తులు హోరాహోరీ పోటి పడిన విషయం తెలిసిందే. మొదటి నుండి ఇందిర కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ కష్టసుఖాల్లో పాలు పంచుకుంటోంది. ఉమ్మడి జిల్లాలోని చేర్యాల ఆమె పుట్టినిల్లు కాగా స్టేషన్‌ఘన్‌పూర్ మెట్టినిల్లు. ఇందిరకు టికెట్ ఖరారు కావడంతో ఆమె నేటి నుండి ప్రచారాన్ని మొదలు పెట్టనుంది. ఇప్పటికే నియోజవర్గంలో స్టేషన్‌ఘన్‌పూర్ మండలంతో పాటు రఘునాధపల్లి, లింగాలఘణపురం, చిల్పూరు. ధర్మసాగర్ తదితర మండలాల్లో ఆమె పర్యటిస్తూనే ఉన్నారు.

ప్రజలను మోసం చేస్తున్న కేసీఆర్ మ్యానిఫెస్టో

- జనగామ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప


నవతెలంగాణ-బచ్చన్నపేట



తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి 10 ఏండ్లు అయిన కొత్త రేషన్ కార్డు ఇవ్వలేని చరిత్ర కేసీఆర్ ప్రభుత్వంది అని జనగామ జిల్లా ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప అన్నారు. ఆదివారం ఆయన మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు.అసలు రేషన్ కార్డు ప్రజలకు ఇవ్వని చరిత్ర తెలంగాణ ప్రభుత్వంది అని, హుజూరాబాద్ ఎన్నికల్లో అమల్లోకి వచ్చిన దళిత బంధు ఎన్ని దళిత కుటుంబాలకు 10లక్షలు ఇచ్చారు. డబల్ బెడ్ రూం, లక్ష రూపాయల రుణ మాఫీ, ఇంటికో ఉద్యోగంపై శ్వేత పత్రం విడుదల చేసే దమ్ము మీ ప్రభుత్వానికి మీకు ఉందా..? అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సద్ది సోమిరెడ్డి, చిమ్ముల నరేందర్ రెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మ సేవలో షేక్ మహమ్మద్ హుస్సేన్

నవతెలంగాణ-ఇనుగుర్తి



మండల కేంద్రంలో లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ కళావేదిక ఆవరణంలో మొదటిసారిగా మతాలకు అతీతంగా ముస్లిం అయినా ప్రముఖ వ్యాపారవేత్త షేక్ మహమ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం ప్రధాన అర్చకులు పండితులు శ్రీ తిరునగరి కృష్ణమాచార్యులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దార్ల రామ్మూర్తి, ఎంపీటీసీ పింగిలి రజిత శ్రీనివాస్, వార్డ్ మెంబర్ పరుపాటి రవీందర్ రెడ్డి, దుర్గామాత మాలాదారులు వద్దిరాజు పెద్ద వెంకటేశ్వర్లు, పరుపాటి రాజేందర్ రెడ్డి, లింగాల నరసయ్య,గడ్డం శ్రీకాంత్, పింగిలి రాజు మహిళలు భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
సోమవారం | అక్టోబర్ 16, 2023 | www.navatelangana.com

జాతీయ క్రీడలకు అంపైర్ గా కొమ్ము రాజేందర్

నవతెలంగాణ-ఇనుగుర్తి



ప్రపంచవ్యాప్తంగా అత్యంత ఆదరణ పొందిన క్రీడల్లో బ్యాడ్మింటన్ ఒకటిగా నిలువగా ఈనెల 19 నుండి 21 వరకు గోవాలో జరిగే జాతీయ క్రీడలకు ఇనుగుర్తి జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్ వ్యాయామ ఉపాధ్యాయుడు అంతర్జాతీయ బ్యాడ్మింటన్ అంపైర్ కొమ్ము రాజేందర్ (అంపైర్)గా ఎన్నికైనట్లు వరంగల్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ ఎస్. రమేష్ కుమార్, డాక్టర్ పి.రమేష్ రెడ్డిలు తెలిపారు. ఈ జాతీయ క్రీడలలో దేశంలో అగ్రశేణి క్రీడాకారులు పాల్గొననున్నారని, గతంలో రాజేందర్ అనేక జాతీయ అంతర్జాతీయ బ్యాడ్మింటన్ పోటీలకు అంపైర్‌గా వ్యవహరించాడని తెలిపారు. ఎంపికైన రాజేందర్‌ను అసోసియేషన్ కోశాధికారి డి.నాగ కిషన్ ఉపాధ్యక్షుడు ఎస్.మోహన్‌రావు, రాష్ట్ర బ్యాడ్మింటన్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి డాక్టర్. ఎం.జితేందర్ రెడ్డి, శ్యాం కుమార్, ప్రసాద్, శ్రీధర్, కిషోర్, భాస్కర్ తదితరులు అభినందించారు.

అక్రమంగా నగదు తరలిస్తే చర్యలు : ఎస్సై రాజు

నవతెలంగాణ-పెద్దవంగర



అక్రమంగా నగదు, మద్యం తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై రాజు అన్నారు. ఎన్నికల కోడ్ అమలు నేపథ్యంలో ఆదివారం మండల కేంద్రంలో పోలీసులు వాహనాల తనిఖీలు విస్తృతంగా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ దృష్ట్యా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల పరిధిలో వాహనాల తనిఖీలు ముమ్మరం చేశామని తెలిపారు. వాహనాల్లో అక్రమంగా నగదు, నగలు, మద్యం రవాణా చేయడం నేరమని పేర్కొన్నారు. రూ.50 వేలకు మించి నగదును తీసుకెళ్లితే సీజ్ చేస్తామన్నారు. నగదు, నగలకు సంబంధించిన ధ్రువ పత్రాలను విధిగా తమ వద్ద ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ బాలాజీ నాయక్, కానిస్టేబుల్ రమేష్, విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వరం బీఆర్ఎస్ మ్యానిఫెస్టో

• జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు

నవతెలంగాణ-మరిపెడ

పేదలకు వరం టిఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో ఉందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు అన్నారు. ఆదివారం ముఖ్యమంత్రి కెసిఆర్ హైదరాబాదులో మేనిఫెస్టో విడుదల చేసిన అనంతరండోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు డిఎస్ రెడ్యా నాయక్ ఆదేశాల మేరకు మరిపెడ మండల కేంద్రంలోని బిఆర్ఎస్ శ్రేణులు నాయకులు, కార్యకర్తలు బాణసంచాలు కాలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఎదురుంగా గాంధీ విగ్రహం దగ్గర నవీన్ రావు మాట్లాడుతూ రైతు బంధు ఎకరాకు ఏడాదికి రూ.16,000.తెల్ల కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి కెసిఆర్ బీమా ప్రతి ఇంటికి భీమా పథకం కేటాయించినట్లు తెలిపారు.అంతేగాక ప్రతి ఒక కుటుంబానికి 4000 రూపాయలు భీమా చెల్లించి ఐదు లక్షల రూపాయల బీమా సౌకర్యం కల్పిస్తాం సాధారణ మరణానికి కూడా వర్తించేలా చేయాలనడం అభినందనీయమన్నారు. ప్రతి రేషన్ కార్డు దారునికి సన్న బియ్యం పంపిణీ (తెలంగాణ అన్నపూర్ణ పథకం) వర్తింప చేస్తారని చెప్పారని తెలిపారు. ఆసరా పింఛన్లు రూ.5 వేలకు పెంపు, వికలాంగుల పింఛన్ 6 వేలకు పెంచినట్లు వివరించారు.అర్హులైన ప్రతి మహిళకు నెలకు రూ.3 వేలు సౌభాగ్య లక్ష్మీ పథకం మన్నారు.అర్హులైన లబ్దిదారులకు రూ. 400 రూపాయలకే సిలిండర్, ఆరోగ్యశ్రీ పరిమితి 15 లక్షలకు పెంపు చేయడం వల్ల పేదలకు ఆరోగ్యం అందుబాటులో ఉంటుందని వివరించారు. అంతేగాక గత ఎన్నికల్లో మేనిఫెస్టోలో లేని కొన్ని పథకాలను తీసుకొచ్చి వాటిని ఏ దేశంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న ధైర్యవంతుడు కేసీఆర్ అన్నారు. మరోసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రి చేసి హ్యాట్రిక్ సాధించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఉప్పల నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ గాదె అశోక్ రెడ్డి, నాయకులు ఉప్పల వెంకటేశ్వర్లు, వీసారపు శ్రీపాల్ రెడ్డి, ఎయిర్టెల్ సురేష్, గుగులోతు రాంబాబు నాయక్, అజ్మీర్ హరి నాయక్, దుస్స నరసయ్య, బాలాజీ, లతీఫ్, యాకూబ్ పాషా, ఊరుకొండ శ్రీనివాస్, ఎడెల్లి పరుశురాములు, అభియోదిన్, వస్రం, పట్టణ వ్యాపారస్తులు తదితరులు ఉన్నారు.

బిఆర్ఎస్ మేనిఫెస్టో విడుదల సందర్భంగా సంబరాలు

గూడూరు : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టో విడుదల చేసిన సందర్భంగా ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ఆదేశాల మేరకు గూడూరు మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వేం వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ర్యాలీ నిర్వహించి టపాసులు కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకర్ నాయక్ కుమారుడు సూర్యచంద్ర, వైస్ ఎంపీపీ ఆరే వీరన్న, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్, నాయకులు బెజ్జంకి రమేష్, మన్మోహన్ రెడ్డి, కోడి రవి, నరసింహ నాయక్, ఐలబోయిన సమ్మక్క, ఆకుల రమేష్‌లు మండల నాయకులు పాల్గొన్నారు.



విపక్షాల దిమ్మతిరిగేలా బీఆర్ఎస్ మేనిఫెస్టో
మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య

పెద్దవంగర : ప్రతిపక్ష పార్టీల దిమ్మతిరిగేలా ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల మేనిఫెస్టో రూపొందించారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు మేనిఫెస్టో విడుదల సందర్భంగా టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సబ్బండ వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కేసీఆర్ బీఆర్ఎస్ మేనిఫెస్టో రూపొందించారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ తోనే తెలంగాణ సుస్థిర పాలన సాధ్యమని చెప్పారు. రాష్ట్రంలో కేసీఆర్ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సీనియర్ నాయకులు కేతిరెడ్డి సోమనర్సింహా రెడ్డి, శ్రీరాం సుధీర్, ముత్తినేని శ్రీనివాస్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్ కుమార్, పాలకుర్తి యాదగిరిరావు, బందు వెంకన్న, సలిదండి సుధాకర్, బొమ్మెరబోయిన రాజు, విశ్వనాథుల జ్ఞానేశ్వర చారి, ఎంపీటీసీ శ్రీనివాస్, సర్పంచులు గుగులోత్ పటేల్ నాయక్, చింతల భాస్కర్ రావు, గ్రామ పార్టీ అధ్యక్షులు బోనగిరి లింగమూర్తి, రెడ్డెబోయిన గంగాధర్, కూకట్ల వీరన్న తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ సంబరాలు

నరసింహులపేట : డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు డిఎస్ రెడ్యా నాయక్ ఆదేశం మేరకు మేనిఫెస్టో విడుదల కావడంతో మండల కేంద్రంలో ఆదివారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. అనంతరం పార్టీ అధ్యక్షులు మైదాం దేవేందర్ మాట్లాడుతూ యతెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ అధినేత సీఎం కేసీఆర్ ఆదివారం మేనిఫెస్టో ప్రకటించారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన వారికి సన్నబియ్యం, సామాజిక పెన్షన్ రూ.5వేలకు పెంపు,







అర్హులైన ప్రజలందరికీ రూ.5లక్షల బీమా, రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీల స్థాయిన డిగ్రీ స్థాయికి పెంపు తదితర సంక్షేమ పథకాలన్ని కొనసాగిస్తామని చెప్పారు. జర్నలిస్టులకు రూ.400కే సిలిండర్, రైతుబంధు పథకానికి రూ.16వేలు అందజేయనున్నట్టు తెలిపారు. కేసీఆర్. హైదరాబాద్‌లో మరో లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించనున్నట్లు,డోర్నకల్ ఎమ్మెల్యేకు రుణపడిఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు వంశీ, ఎంపీటీసీల పోరం మండల అధ్యక్షులు గుగులోతు రవి నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు కే.జగదీశ్వర్, పటేల్ రామన్న గౌడ్, గండి దామోదర్, రవి, వెంకన్న, వైస్ ఎంపీపీ దేవేందర్ నాయక్, రవితో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, వార్డు సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు



హరిప్రియకు టికెట్ రావడంతో సంబరాలు

నవతెలంగాణ-బయ్యారం

ఇల్లందు నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా హరిప్రియను ప్రకటించిన సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డు నందు కేసీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేసి బాణాసంచా పేల్చుతూ సంబరాలు చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



సేవలతోనే ఉద్యోగులకు గుర్తింపు
ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉషాదయాకర్ రావు

నవతెలంగాణ-పెద్దవంగర

ఉద్యోగి అందించిన సేవలే సమాజంలో గుర్తింపునిస్తాయని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉషాదయాకర్ రావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని సాయి గార్డెన్‌లో నిర్వహించిన తపాల ఉద్యోగి బోగోజు భద్రయ్య చారి పదవి విరమణ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం వరంగల్ తపాల సూపరింటెండెంట్ మాడిశెట్టి నరసింహా స్వామి, సర్పంచులు వెనుకదాసుల లక్ష్మీ రామచంద్రయ్యశర్మ, మోత్కూరి రవీంద్ర చారితో కలిసి మాట్లాడారు. భద్రయ్య చారి గత 44 ఏళ్లుగా విశిష్ట సేవలు అందించి, ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని ప్రశంసించారు. విరమణ ఉద్యోగులకే తప్పా, సమాజ శ్రేయస్సు కాదని అన్నారు. ప్రతి ఉద్యోగి పదవి విరమణ సహజమని, భవిష్యత్ లోనూ సమజ సేవా కార్యక్రమాలు కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో పాలకుర్తి ఎంపీపీ నాగిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు ఏదునూరి శ్రీనివాస్, ఎన్‌యూజీడీఎస్ లీడర్స్ ప్రభాకర్ రెడ్డి, ఉమేష్, ఎండీ ఖలీల్, బిక్షపతి, వెంకన్న, తపాల సిబ్బంది అజీముద్దీన్, యాకుబ్ అలీ, బీపీఎంలు, రవీందర్ రెడ్డి, వెంకన్న, భాస్కరా చారి, సాహితీ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరిన సర్పంచ్ రవి సింగ్ రాథోడ్

నవతెలంగాణ-గూడూరు

బీజేపీ పార్టీ నుండి గుండెంగా గ్రామ సర్పంచి రవి సింగ్ రాథోడ్ ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూనావత్ రమేష్ నాయక్ ఆధ్వర్యంలో చేరిక కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి కాంగ్రెస్ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వారితోపాటు దాదాపు వివిధ పార్టీల నుండి వారి ఆధ్వర్యంలో వార్డు మెంబర్లు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, బిజెపి నాయకులు, కార్యకర్తలు సుమారు 100 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరాయి. అనంతరం మండల కాంగ్రెస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి మాట్లాడుతూ బీజేపీ, టిఆర్ఎస్ ప్రభుత్వాలు చేస్తున్న అరాచకాలను అరికట్టాలంటే గద్దె దించడం ఒకటే మార్గమని ఈ ప్రభుత్వపు భూటకపు మాటలకు చరమగీతం పాడే రోజులు దగ్గర పడ్డాయని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పార్టీపై ఘాటైన విమర్శలు చేశారు. తీవ్ర స్థాయిలో మండి పడ్డారు ఒకే లక్ష్యం కాంగ్రెస్ గెలుపే దేహంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బీరం శ్రీపాల్ రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చంటి స్వామి, సీనియర్ జిల్లా నాయకులు మాధవపెద్ది అమరేందర్ రెడ్డి, మండల నాయకులు కన్నెబోయిన వెంకన్న, మాజీ టౌన్ అధ్యక్షులు రసూల్, గూడూరు టౌన్ అధ్యక్షులు యాకయ్య, వాంకుడోత్ కొమ్మాలు, కామగాని చంద్రమౌళి, భీమగాని శ్రీనివాస్, గాజులగట్టు అధ్యక్షులు ఎల్లికట్టే వెంకన్న, గోపగాని యాదగిరి, సూర గంగయ్య, సిటీ యూత్ ప్రెసిడెంట్ మండల మల్లేష్ యాదవ్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు గుగులోత్ బాలు నాయక్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు శంకర్, బిసి సెల్ మండల అధ్యక్షుడు రాజులపాటి యాకయ్య, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్, సూర శ్రీను గుండెంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికులకు సన్మానం

నవతెలంగాణ-గూడూరు

గూడూరు మండల కేంద్రంలో భారత రత్న మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గారి 93వ జన్మదినాన్ని పురస్కరించుకొని గూడూరు మండల కేంద్రంలో అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్ గూడూరు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోడూరు గ్రామపంచాయతీ కార్మికులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ఎండి కాసిం మాట్లాడుతూ అబ్దుల్ కలాం ఎక్కడో రామేశ్వరంలోని ధన స్కూటీ అనే మారుమూల గ్రామంలో పేద కుటుంబంలో జన్మించి ఎన్నో కష్ట నష్టాలు ఎదుర్కొని న్యూస్ పేపర్ పంచుతూ మద్రాస్ ఐఐటి కాలేజీలో ఏరోనాటికల్ ఇంజనీరింగ్ పూర్తి చేసి భారతదేశానికి క్షిపణి శాస్త్రవేత్తగా తయారై రోహిణి కక్ష్యలోకి ఎస్ఎల్వి-3ని పంపిన ఘనుడు అని భారతదేశానికి 11వ రాష్ట్రపతిగా అనేక సేవలందించడం జరిగిందని కోరిక నమ్మకం విశ్వాసం అనే మూడు నినాదాలతో యువత ముందుకెళ్లాలని ఇప్పటికీ అతని పుట్టినరోజు సందర్భంగా తమిళనాడులో యువతనోత్సవం జరుగుతుందని ప్రతి ఒక్కరూ అబ్దుల్ కలాం స్ఫూర్తిగా తీసుకునే ముందుకు సాగాలన్నారు. అనంతరం ఆరోగ్యమే మహాభాగ్యం అనే లక్ష్యంతో ఉమ్మడి గూడూరు గ్రామపంచాయతీ పరిధిలోని పారిశుద్ధ్య కార్మికుల సేవలను గుర్తించి ఈ సందర్భంగా వారిని సాల్వతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాలునాయక్, ప్రధాన కార్యదర్శి పెనుక ప్రభాకర్, ఉపాధ్యక్షులు బానోతు లక్ష్మణ్ నాయక్, కోశాధికారి బత్తుల శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి వాంకుడు గోపీనాథ్, గౌరవ సభ్యులు స్వామి, కొమ్మాలు, భూపతి శ్రీనివాస్, మాయబోయిన వెంకన్న, వీరన్న, వల్లపు శ్రీను, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఉపాధి లేక ఆర్టిస్టులు విలవిల..?

నవతెలంగాణ-మరిపెడ

పాలకులు అనుసరిస్తున్న విధానాలతో చివరికి గ్రామీణ ప్రాంతంలో జీవిస్తున్న ఆర్టిస్టులు ఉపాధి కోల్పోయి విలవిలాడుతున్న వైనం నెలకుంది. విద్యాసంస్థల బోర్డులు, వివిధ వ్యాపారుల ప్రకటనలు, ప్రభుత్వ పథకాల బోర్డు రాతలతో జీవనం కొనసాగించే ఆర్టిస్టులకు నూతన టెక్నాలజీ రంగం పేరుతో వెలసిన ఫ్లెక్సీలు కంపెనీల మూలాన, సోషల్ మీడియా ప్రభావంతో ఆర్టిస్టుల ఉపాధిని కొల్లగొట్టాయి, ఫ్లెక్సీలు రాకముందు రోజు 2000 రూపాయలు సంపాదించే ఆర్టిస్ట్ కళాకారులు ఫ్లెక్సీల కంపెనీల పుణ్యాన రోజు 200 రూపాయలు కూడా రాని పరిస్థితి ఉందని పలువురు ఆర్టిస్టులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకప్పుడు ఎలక్షన్ వచ్చినయంటే ఆర్టిస్టులకు పండగల ఉండేదని చేతినిండా పని దొరికేదని ఎన్నికల కమిషన్ తీసుకొచ్చిన నూతన విధానం వల్ల కూడా ఉన్న ఉపాధి లేకుండా పోయిందని పలువురు ఆర్టిస్టులు వాపోతున్నారు. ఉన్నతమైన చదువులు చదివిన ఉద్యోగాలు రాక ఉపాధి కోసం ఆర్టిస్టులుగా మారిన మాకు ఇప్పుడు మేము గీస్తున్న బొమ్మలు మా ఆకలి తీర్చలేక పోతున్నాయని బాధ వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయాల బోర్డులను సైతం ఫ్లెక్సీలతో ముంచేస్తున్నారని పేర్కొన్నారు. మండలానికి 15 మంది ఉన్నప్పటికీ ఎంతో మంది జీవితాలను మా కళారూపంతో అందంగా మార్చిన మా బతుకులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే అన్నచందంగా ఉందన్నారు.

ప్రభుత్వ పథకాల ప్రచారం మాకే ఇవ్వాలి : తప్పెట్ల వెంకట్, ఆర్టిస్ట్

ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలు తీసుకొస్తున్నప్పటికీ అవి ప్రజలకు విస్తృతంగా తెలియజేయడానికి మాలాంటి ఆర్టిస్టుల ద్వారా గ్రామ గ్రామాన ప్రచారం చేయడానికి ఉపయోగించుకొని మాకు ఉపాధి కల్పించాలని మండల కేంద్రానికి చెందిన సీనియర్ ఆర్టిస్టు తప్పెట్ల వెంకట్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత 30 సంవత్సరాలుగా ఆర్టిస్టు కళాకారునిగా ప్రభుత్వాలకు ప్రవేటు వ్యక్తులకు ప్రచారం చేస్తున్నామని వస్తున్న నూతన టెక్నాలజీతో ఉపాధి దెబ్బతింటుందని, పేదరికంతో ఉన్న మాకు టెక్నాలజీని అందిపుచ్చుకోలేకపోతున్నామని, రుణాలు ఇచ్చి ప్రభుత్వాలు గ్రామీణ ఆర్టిస్టు కళాకారులను ఆదుకోవాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని కోరారు.



పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

• ఏపీఎం వరదయ్య

నవతెలంగాణ-నెల్లికుదురు



పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకోవాలని ఏపీఎం వరదయ్య అన్నారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో మానవహారం పాటించి చేతుల శుభ్రపరచుకునే విధానంపై అవగాహన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల నుండి బయట పడాలని పరిసరాలను పరిశుభ్రతతో ఉంచుకోవాలన్నారు. చేతులను శుభ్రపరచుకొని ఆహార పదార్థాలు తీసుకుంటే ఏలాంటి జబ్బులు దరి చేరవని,అందుకోసం మనం ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం మనపై ఉందన్నారు. మన ఇంటి చుట్టూ చెత్త, నీటి నిలువ లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రపరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిసి మహేందర్ వివోఏలు స్వప్న, హైమా, నాసిహత్ బేగం, శ్రీలత, అరుణ, పుష్పలత, రమేష్‌తో పాటు అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, గ్రామపంచాయతీ కారోబార్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మృతి చెందిన కుటుంబాలకు అండగా ఉండాలి

• బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యాదవ రెడ్డి

నవతెలంగాణ-నెల్లికుదురు



మృతి చెందిన కుటుంబాలకు ప్రతి ఒక్కరం అండగా నిలవాలని కోరినట్లు కాంగ్రెస్ పార్టీ మహబూబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎదెల్ల యాదవ రెడ్డి అన్నారు. మండలంలో వస్త్రం తండా గ్రామంలో గుగులోతు శీను కుమార్తె వసంత అనారోగ్యంతో మరణించడంతో మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లుతో కలిసి మృత దేహానికి పూలమాల వేసే కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆమె మృతి చెందడం బాధాకరమని అన్నారు. ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు తన వంతు సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్,మండల అధికార ప్రతినిధి కుమ్మరికుంట్ల మౌనేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్ట వెంకట్ రెడ్డి, తోట యాకన్న, గ్రామ పార్టీ అధ్యక్షులు రమేష్, గుగులోతు రవి, దేవేందర్, జితేందర్, లాల్ సింగ్, పందిరి లచ్చిరాం నాయక్, మల్సూర్ శివ, వెంకన్న పాల్గొన్నారు.



ఆదాయాన్ని పెంచేందుకు సిబ్బంది కృషి చేయాలి : డిపో మేనేజర్ పరిమళ

నవతెలంగాణ-తొర్రూరు

ఆర్టీసీ డిపో ఆదాయాన్ని పెంచేందుకు కార్మికులు కృషి చేయాలని డిపో మేనేజర్ పరిమళ పిలుపు నిచ్చారు. ఆర్టీసీ ఎండి సజ్జనార్ ఆదేశానుసారం తొర్రూర్ డిపో నందు ఆదివారం 100 డేస్ గ్రాండ్ ఫెస్టివల్ ఛాలెంజ్ జెండాను డిపో మేనేజర్ కె. పరిమళ ఆవిష్కరించి జెండా పండుగను జరుపుకున్నారు. ఈ వంద రోజుల కార్యక్రమం 15 నుండి 22 వరకు అమలులో వుంటుందని తెలిపారు. ఈ ఛాలెంజ్‌లో దసరా, దీపావళి, క్రిస్టమస్, న్యూ ఇయర్ మరియు సంక్రాంతి పండుగలకు ప్రయాణికుల సౌకర్యార్థం అధిక సంఖ్యలో బస్సులు నడిపి సంస్థ ఆదాయాన్ని పెంచుటకు సిబ్బంది కృషి చేయాలని డిపో మేనేజర్ కె. పరిమళ కోరారు.ఈ సందర్భంగా సెప్టెంబర్ మాసంలో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన ఉద్యోగులని సన్మానించి అభినందిచారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇంచార్జ్ జి.రజిత, గ్యారేజ్ ఇంచార్జ్, సమ్మాద్, కంట్రోలర్స్, ట్రాఫిక్, గ్యారేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా రేఖ అశోక్

నవతెలంగాణ-నెల్లికుదురు



మండలంలోని రావిరాల గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ విభాగ ఉపాధ్యక్షుడిగా రేఖ అశోక్‌ను నియమించినట్లు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోగుల అశోక్ యాదవ్ తెలిపారు. మండల కేంద్రంలో ఆదివారం ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌లో కొనసాగినందుకు ఆయనకు ఈ పదవిని కట్టబెడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రేఖ అశోక్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి, రాబోయే ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకుడు రాస వెంకటరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు కత్తుల కృష్ణమూర్తి, పబ్బ సూర్యప్రసాద్, రాము, నగేష్, యాకన్న తదితరులు పాల్గొన్నారు.



సెమీ ఫైనల్‌కు చేరుకున్న జోనల్ క్రీడలు

నవతెలంగాణ-మరిపెడ

సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న జోనల్ క్రీడలు ఆదివారం సెమీఫైనల్‌కు చేరుకున్నాయి. క్యారం బోర్డు గేమ్స్‌లో అండర్-14 విభాగంలో పాల్వంచ విద్యార్థులకు మొదటి బహుమతి, దమ్మపేట విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలిచారు. అండర్-17 విభాగంలో సత్తుపల్లి విద్యార్థులు ప్రథమ స్థానం, పరకాల విద్యార్థులకు ద్వితీయ స్థానం సాధించారు. అండర్-19 విభాగంలో నర్సంపేట విద్యార్థులకు ప్రథమ స్థానం సాధించగా ముదిగొండ విద్యార్థులు ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. వీటితోపాటు ఇతర విభాగాలలో కబడ్డీ, వాలీబాల్, హ్యాండ్ బాల్ తదితర ఆటలు ఫైనల్ కు చేరినట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తెలిపారు. కాగా ఈ క్రీడల్లో విజేతలైన విద్యార్థులకు స్థానిక ఎస్సై దూలం పవన్ కుమార్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ బడి తండా గ్రామ శాఖ ఎన్నిక

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని బడి తండా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని ఏకాగ్రీవంగా ఆదివారం ఎన్నిక చేసుకున్నారు. ఈ సందర్భంగా బడి తండా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఒక వేదిక ఏర్పాటు చేసుకొని పార్టీ అభివృద్ధికి పాటుపడాలని నిర్దేశం చేసుకున్నామన్నారు.అనంతరం గ్రామ కమిటీని ఎన్నుకున్నామని తెలిపారు. ఎన్నికైన వారిలో బడి తండా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షునిగా బలావత్ రాజేందర్, ఉపాధ్యక్షునిగా భూక్య రమేష్ కోశాధికారిగా గుగులోతులాలను ఏకాగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామని, గ్రామంలో ఏ సమస్య వచ్చినా ముందుండి పోరాడుతామని, ప్రజల సమస్య నా సమస్య భావించి సమస్యల పరిష్కార దిశగా వెళ్తామని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరేసేందుకు మా వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి గూడెం మాజీ సర్పంచ్ బండారు మల్లయ్య, ఉపేందర్, శ్రీను, రమేష్, బాలు, వెంకన్న, కిషన్, శ్రీను, లాలూ తదితరులు పాల్గొన్నారు.

దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు

నవతెలంగాణ-గూడూరు

దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గూడూరు గూడూరు మండలంలో దుర్గా బెంగళూరు బేకరీ ఆధ్వర్యంలో ఆదివారం ప్రారంభమయ్యాయి. నవరాత్రుల్లో భాగంగా బాలత్రిపుర సుందరి దేవి అవతారంలో దర్శనమిచ్చారు.ఈ కార్యక్రమంలో స్వాములు బెంగళూరు బేకరీ హరీష్ కవన, గుగులోత్ సురేష్, బానోత్ రాము, బానోతు వీరన్న, అంగోత్ జగన్, విగ్రహ దాత ఆకుతోట వెంకన్న ధనలక్ష్మి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రలోభాలకు మోసపోవద్దు : కేఎస్ఆర్

నవతెలంగాణ-పెద్దవంగర



బీఆర్ఎస్ ప్రలోభాలకు మరోసారి మోసపోవద్దని జనగాం జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి కర్ర శ్రీనివాస్ రెడ్డి (కేఎస్ఆర్) అన్నారు. ఇంటింటికి, గడపగడపకు బీజేపీ కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండల కేంద్రంలో బీజేపీ నాయకులు ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో పాలకుర్తి గడ్డపై కాషాయ జెండా ఎగరడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులను ప్రజలు నమ్మొద్దని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు గౌడ్, మండల అధ్యక్షుడు బొమ్మెరబోయిన సుధాకర్, ఉడుత శ్యామ్, కొయ్యేడ ముఖేష్, తలారి సోమయ్య, జలగం ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుల ఆర్థిక సహాయం



నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పస్రా గ్రామంలో గత నెలలో మేడబోయిన వెంకటేష్ గుండెపోటుతో మృతిచెందాడు. ఆదివారం బాధిత కుటుంబాన్ని వెంకటేష్ 2001-2002 పదవ తరగతి బ్యాచ్ మిత్రులు పరామర్శించి రూ.45,516 ఆర్థికసాయం అందజేశారు. వెంకటేష్ కుటుంబ సభ్యులకు భవిష్యత్తులో కూడా అండగా ఉండి ఆదుకుంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలేటి తిరుపతి, మొహమ్మద్ రబ్బానీ పాషా,పగడాల శ్రీకాంత్, నోముల రవి, ఈసం శ్రీకాంత్, తేజవత్ సుక్యా, చొప్పరి రాజేందర్, ఆలేటి రాజు, సంజీవ పాల్గొన్నారు.

డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో మండలస్థాయి కబడ్డీ పోటీలు

నవతెలంగాణ-మంగపేట

డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీ నుండి మండల కేంద్రంలోని గంపోనిగూడెం బీసీ హాస్టల్ మైదానంలో మండల స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించనున్నట్లు ఆ సంఘం మండల శాఖ అధ్యక్షుడు సంజీవ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. యువతలో ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకు తాము నిర్వహించే ఈ పోటీలు దోహదం చేస్తాయని తెలిపారు.ఈ నెల పందొమ్మిది, ఇరవై, ఇరవై ఒకటవ తేదీల్లో నిర్వహించే కబడ్డీ పోటీల్లో ఆసక్తి కలిగిన క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొని తమ క్రీడా నైపుణ్యాలను ప్రదర్శించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిట్యాల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తగూడ బీఆర్ఎస్‌లో భగ్గుమన్న విభేదాలు

- కొత్తగూడలో బీఆర్ఎస్‌కు బంజారాలు (లంబాడీలు) దూరం
- ఈ నెల 17న ఎమ్మెల్యే అభ్యర్థి నాగజ్యోతితో తేల్చుకుంటాం
- నాయకుల ఒంటెద్దు పోకడలే
- మూకుమ్మడి నిర్ణయం తీసుకుంటాం



నవతెలంగాణ-ములుగు

ములుగు నియోజకవర్గ పరిధిలోని మహబూ బాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలో బీఆర్ఎస్ లోని విభేదాలు భగ్గుమన్నాయి. మండలంలో 33 తండాల్లో 5200 ఓట్లు ఓట్లు ఉన్న బంజారాలు (లంబాడీలు)ను బీఆర్ఎస్ నాయకత్వం పట్టించు కోకపోవడం, స్థానిక మండల నాయకులు ఒం టెద్దు పోకడలతో పోవడం, స్థానిక బంజారాలను కలిసివేసింది. అయినప్పటికీ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి కలుపుకొనిపోతుందని ఆని వేచి చూసి నప్పటికీ కనీసం పట్టించుకోకుండా ఆదివారం హై దరాబాద్ సమావేశానికి బంజారా నాయకులను పిలవకపోవడంతో మనోవేదన గురైన బంజారా నాయకులు బహిర్గతంగానే తాడోపేడో తెలుసు కుంటామని కొత్తగూడ కేంద్రంలో ఆదివారం వారి నిరసన వ్యక్తం చేశారు. ఈ నెల 17న బిఆర్ఎస్ బంజారా నాయకులు మాలోత్ నంద నాయక్, అజ్మీర రాజన్న ల ఆధ్వర్యంలో తండాల బంజారా నాయకులమంత కలిసి కార్యచరణ ప్రకటిస్తామ న్నారు. లంబాడీలను పార్టీలో చిన్నచూపు చూస్తున్నదని,పార్టీలో లంబాడిలకు సముచిత న్యాయం, గౌరవం కల్పించబడటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పార్టీ ములుగు అధిష్ఠానం గుర్తించకపోవడం ప్రధాన కారణమని,కొత్తగూడ మండల నాయకుల ఒంటెద్దు పోకడ వల్లే మేము దూరం అవుతున్నామన్నారు. ఈ సమావే శంలో బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి భానో త్ జవహర్‌లాల్ నెహ్రూ,పిఎస్ఎస్ పోగుళ్లపల్లి డైరెక్టర్ భూక్య సురేష్, రేన్య తండా సర్పంచ్ బానోతు రమేష్ రాథోడ్, పోగులపల్లి సర్పంచ్ అజ్మీర మంగమ్మ రవి, గుంజేడు సర్పంచ్ అజ్మీర రజిత రమేష్ నాయక్, చెరువు ముందు తండా సర్పంచ్ జాటోత్ పూల్ సింగ్ రవి, యువ నాయకులు మాలోత్ సంతోష్, మాలోతునంద, బానోతు నరేష్, బానోతు యాక స్వామి, బానోతు రమేష్, భీముడు తదితరులు పాల్గొన్నారు.



సబ్‌స్టేషన్ ఆపరేటర్ నిర్లక్ష్యం...

- విద్యుద్ఘాతానికి గురై అన్‌మ్యాన్డ్‌కు గాయాలు...
- మానవత్వం చాటుకున్న బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు

నవతెలంగాణ-గణపురం

సబ్ స్టేషన్ ఆపరేటర్ నిర్లక్ష్యం మూలంగా అన్‌మాన్డ్ ఉద్యోగి విద్యుద్ఘాతానికి గురై స్తంభంపై నుండి పడి తీవ్ర గాయాలైన సంఘటన ఘనపురం మండలంలో ఆదివారం చోటుచేసుకుంది. గణపురం మండలం అప్పయ్యపల్లి సమీపంలోని మోరంచవద్ద అన్‌మ్యాడ్ ఉద్యోగి జనగాని కిరణ్ ఎల్‌సి తీసుకుని కరెంటు స్తంభం ఎక్కి ట్రాన్స్‌ఫార్మర్ హెడ్‌ఫీజు వైర్ వేస్తుండగా విద్యుత్‌షాక్ గురవ్వడంతో కిరణ్ విద్యుత్ స్తంభంపై నుండి కింద పడడంతో తలకు నడుముకు తీవ్ర గాయాలయ్యాయి. బాధితున్ని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి తన వాహనంలో గణపురం పిహెచ్సికి తీసుకొచ్చి ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం ప్రైవేటు అంబులెన్స్ ద్వారా తరలించారు. కాగా వెల్తుర్లపల్లి సబ్ స్టేషన్‌లో ఎల్సీ తీసుకున్నప్పటికీ సబ్ స్టేషన్ ఆపరేటర్ కరెంటు వేయడంతో ఒక్కసారిగా విద్యుత్ షాక్‌కు గురై రైతులు చూస్తుండగానే స్తంభం పై నుండి కింద పడడంతో తలకు నడుముకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో ఆయన పరిస్థితి విషమంగా ఉంది. అటుగా వెళుతున్న బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి గాయపడ్డ కిరణ్‌ను తన వాహనంలో గణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువచ్చి ప్రథమ చికిత్స చేయించి వరంగల్ కు తరలించారు. కాగా గతంలో కూడా అన్ మ్యాన్డ్‌గా పనిచేస్తున్న మూల శ్రీనివాస్ కూడా విద్యుత్ స్తంభం ఎక్కడంతో ఆపరేటర్ కరెంటు వేయడంతో తీవ్ర గాయాలై ప్రాణప్రయస్థితి నుండి బయటపడ్డాడు. ప్రస్తుతం గణపురం మండలంలో ఇది రెండవ కేసుజ ఇలాంటి సంఘటనలు జరగకుండా విద్యుత్‌శాఖ అధికారులు సరిచేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.



కాళేశ్వరముక్తేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని శ్రీ కాళేశ్వరముక్తేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ దేవాలయాలైన శ్రీ శుభానంద, శ్రీ సరస్వతి దేవి ఆలయాల్లో దేవస్థానం ప్రధాన అర్చకులు త్రిపురారీ కృష్ణమూర్తి శర్మ ఆధ్వర్యంలో ఆదివారం పూర్ణాభిషేకం అలంకరణ, గణపతి పూజ, అకండ దీపారాధన, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కాళేశ్వరం వాస్తవ్యులు రామగుండం రాంమూర్తి దంపతులు శ్రీ శుభానంద అమ్మవారికి వెండి ముఖ కవచం బహుకరించారు. ఆలయ ధ్వజస్థభంకు సుమారు రూ.3,00,000 విలువైన ఇత్తడి తొడుగు తయారు చేయిచి సమర్పించారు. అనంతరం ఈదుల పల్లి శాంతి కుటుంబ సభ్యులు శ్రీ సరస్వతి అమ్మవారి ఆలయ ధ్వజస్థంభంకు రూ.1,80,000తో ఇత్తడి తొడగు తయారు చేయించి సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ ఎస్ మహేష్, చైర్మెన్ లింగంపల్లి శ్రీనివాసరావు, ధర్మకర్తలు కామిడి రాంరెడ్డి, ఆడప సమ్మయ్య, ప్రశాంత్ రెడ్డి, బండి రాజయ్య, కలికోట దేవేందర్, కుంబం పద్మ, సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్,దేవాలయం అర్చకస్వాములు, సిబ్బంది, కాళేశ్వరం గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆదరించండి.. అభివృద్ధి చేస్తా...

- ప్రజా దీవెన యాత్రలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు



నవతెలంగాణ-భూపాలపల్లి

ఆదరించి గెలిపిస్తే అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలన్నింటినీ తప్పక అమలు చేస్తుందని, పోడు భూముల రైతులకు పట్టాలు ఇస్తుందని భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో భూపాలపల్లి నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదం కోసం ఆదివారం నుండి ప్రజా దీవెన యాత్ర భూపాలపల్లి రూరల్ మండలంలోని అటవీ గ్రామం అయిన ఆజంనగర్ గ్రామం నుండి యాత్ర చేపట్టారు. ఉదయం నుండి సాయంత్రం వరకు జీఎస్సార్ ఆజంనగర్, నాగారం, రాజీవ్ నగర్, పంబాపూర్, నందిగామ, దీక్షకుంట, దూదేకులపల్లి, గొల్లబుద్దారం గ్రామాలలో ప్రజా దీవెన యాత్ర సాగింది.ప్రజా దీవెన యాత్రకు వెళ్లే ముందు రేగొండ మండలం కొడవటంచ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అక్కడి నుండి బయలుదేరి భూపాలపల్లి పట్టణంలోని హనుమాన్ దేవాలయంకు చేరుకుని అక్కడ ఈ సంవత్సరం కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆజంనగర్ గ్రామానికి చేరుకున్న గండ్ర సత్యనారాయణరావుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం అక్కడి నుండి గ్రామంలోని భూలక్ష్మి సెంటర్ వరకు యాత్ర సాగింది. యాత్ర మధ్యలో గ్రామస్తులకు జీస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలతో కూడిన కరపత్రాన్ని అందజేశారు. అనంతరం గ్రామంలోని బొడ్రాయి వద్ద కొబ్బరి కాయ కొట్టారు. అనంతరం ప్రచార రథం పై నుండి జీఎస్సార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలతో పాటు ఇచ్చిన అన్ని హామీలను అమలు పరుస్తుందని అన్నారు. బీఆర్ఎస్‌కు ఆరు గ్యారంటీల భయం పట్టుకుందని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తొమ్మిదిన్నర ఏళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో పోడు భూముల రైతులకు ఒరిగిందేమీ లేదని అన్నారు. కాంగ్రెస్ హయాంలోనే పోడు భూముల రైతులకు పట్టాలు ఇచ్చినట్టు చెప్పారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే పోడు భూములకు పట్టాలు ఇస్తామని అన్నారు. భూపాలపల్లిలో బీఆర్ఎస్ గెలిస్తే డబ్బులు గెలిచినట్టు, తాను గెలిస్తే భూపా లపల్లి నియోజకవర్గ ప్రజలు గెలిచినట్లని అన్నారు. కాగా, ఆయా గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్, బీజేపీ ఇతర పార్టీలకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరగా, వారికి గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఎన్నికలకు సమయం దగ్గర పడుతుందని గృహలక్ష్మీ, దళితబంధు వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి, ప్రజలను బీఆర్ఎస్ మోసం చేసిందని ఎద్దేవా చేశారు. ప్రజా శ్రేయస్సు ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని, రాబోయే అన్ని ఎన్నికల్లోనూ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. దేశంలో, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీయేనని, అందుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు, మాజీ మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు గాజర్ల అశోక్, భూపాలపల్లి రూరల్ మండల అధ్యక్షుడు సుంకరి రామచంద్రయ్య, టీపీసీసీ సభ్యులు చల్లూరి మధు, సీనియర్ నాయకుడు బుర్ర కొమురయ్య, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్, ఎస్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్, తదితరులు ఉన్నారు.

గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడి

50 లీటర్ల గుడుంబా స్వాధీనం, 4వేల లీటర్ల బెల్లం పానకం ధ్వంసం, ముగ్గురిపై కేసు నమోదు

నవతెలంగాణ-మహాదేవపూర్

గుడుంబా స్థావరాలపై ఎస్సై రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం పోలీసులు దాడులు నిర్వహించారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని ఎన్మపల్లి గ్రామ శివారు లో గుడుంబా స్థావరాలపై దాడులు చేసి సుమారు 50 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని, 4 వేల లీటర్‌ల బెల్లం పానకంను ధ్వంసం చేసి కోర్లకుంట గ్రామానికి చెందిన ఇద్దరు ఎన్మ పల్లి గ్రామానికి చెందిన ఒకరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు.

గుడుంబా విక్రయిస్తున్న ముగ్గురిపై కేసు

నవతెలంగాణ-గోవిందరావుపేట

ప్రభుత్వ నిషేధిత మత్తు పదార్థమైన గుడుంబాను విక్రయిస్తున్న ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు పస్రా ఎస్ఐ షేక్ మస్తాన్ తెలిపారు. ఆదివారం మండలంలో ఎస్ఐ సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ చేపట్టారు. నమ్మదగిన సమాచారం మేరకు రంగపూర్ గ్రామం లో తనిఖీ చేశారు. రంగపూర్‌కు చెందిన నునవాత్ సరోజన వద్ద 10 లీటర్లు, వట్టం జయమ్మ వద్ద 10 లీటర్లు, అజ్మీరా విజయ వద్ద 10 లీటర్ల గుడుంబా లభ్యం కాగా స్వాధీనంచేసుకున్నారు. నిందితు లను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

అక్రమంగా మద్యం విక్రయాలు.. ఇద్దరిపై కేసు

నవతెలంగాణ-గోవిందరావుపేట

అక్రమంగా బెల్ట్ షాపుల్లో మద్యం నిల్వ చేసి విక్రయిస్తున్న ఇద్దరి వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు పస్రా పోలీస్ స్టేషన్ ఎస్ఐ షేక్ మస్తాన్ తెలిపారు. ఆదివారం మండల పరిధి గ్రామాల్లో బెల్ట్ షాపులలో ఎస్సై షేక్ మస్తాన్ తన సిబ్బందితో కలిసి ఎలక్షన్ కోడ్ నేపథ్యంలో ఆకస్మిక తనిఖీ చేశారు. మొద్దులగూడెంకు చెందిన పడియా రాజు వద్ద రూ.4920 విలువైన మద్యం, చల్వాయికి చెందిన పంగ గణేష్ వద్ద రూ.7886 విలువైన మద్యం లభించగా స్వాధీనం చేసుకున్నారు. మద్యం సీజ్ చేసి ఇరువురిపై కేసులు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు.

విద్యుద్ఘాతంతో వ్యక్తి మృతి

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని బోరునర్సాపురం గ్రామానికి చెందిన దుర్గం సత్యం (52) అనే వ్యక్తి విద్యుద్ఘాతంతో మృతి చెందాడు. గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన దుర్గం సత్యం తన పొలం వద్దకు వెళ్లి మోటరుకు వైరును పరుస్తున్న క్రమంలో షాక్ కు గురై మరణించినట్లు తెలిపారు.



బీఆర్ఎస్ మేనిఫెస్టోతో పార్టీ శ్రేణుల హర్షం

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ విడుదల చేసిన మేనిఫెస్టో టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో భూపాలపల్లి అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్ధన్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని అన్నారు. ఈ ఎన్నికల్లో కూడా మేనిఫెస్టోలో బడుగు బలహీన వర్గాల పేద మధ్యతరగతి వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూర్చే విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ 2023 మేనిఫెస్టో ప్రకటించడం హర్షనీయమని అన్నారు. ముచ్చటగా రాష్ట్రంలో మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రిగా గెలిచి హ్యాట్రిక్ సాధిస్తాడని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కళ్లెపు రఘుపతిరావు, స్థానిక కౌన్సిలర్లు బద్ధి సమ్మయ్య, ముంజంపల్లి మురళి జక్కం రవికుమార్, నూనె రాజు, దార పూలమ్మ, స్థానిక నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో సంబరాలు



నవతెలంగాణ -మహాముత్తారం

బీఆర్ఎస్‌పై ప్రజల నుండి వ్యతిరేకత లేదని, జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో హ్యాట్రిక్‌లను బద్దలు కొడతామని మహాముత్తారం మాజీ జెడ్పీటీసీ మండల రాజిరెడ్డి అన్నారు. ఆదివారం బీఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలో ప్రజసంక్షేమమే ధ్యేయంగా ప్రకటించిన సందర్భంగా బీఆర్ఎస్ మంథని నియోజకవర్గం ఇన్‌చార్జి, పెద్దపల్లి జెడ్పీ చైర్మెన్ పుట్ట మధుకర్, భూపాలపల్లి జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీ హర్షిణిరాకేష్ ఆదేశాల మేరకు మహాముత్తరం మండల కేంద్రంలో మాజీ జెడ్పీటీసీ మందాల రాజిరెడ్డి ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి సంబరాలు జరుపు కున్నారు. ఈ కార్యక్రమంలో కాటారం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాధారపు స్వామి, మండల మహిళా అధ్యక్షురాలు లింగమల రుమ దేవి, పక్కల రాజబాబు బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సంబరాలు



నవతెలంగాణ-మహాదేవపూర్

ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రవేశపెట్టిన మేనిఫెస్టో ప్రకటించిన సందర్భంగా బీఆర్ఎస్ మంథని నియోజక వర్గం ఇన్‌ఛార్జి, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్, భూపాల పల్లి జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీ హర్షిని రాకేష్ ఆదేశాల మేరకు మహాదేవపూర్ మండల కేంద్రంలో లింగంపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆదివారం బస్టాండ్ సెంటర్‌లో సంబరాలు జరుపుకున్నారు. బీఆర్ఎం ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఎన్ని ప్రలోభాలు పెట్టినా...

- మా నాయకులు నన్ను వదిలి పోరు
- బీఆర్ఎస్ పతనం ములుగు నుంచే ఆరంభం
- స్వంత గూటికి రాంపూర్ సర్పంచ్ ఈసం స్వామి, ఉపసర్పంచ్ కంచర్ల శ్రీనివాస్ చారి
- కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే సీతక్క



నవతెలంగాణ - ములుగు

కొత్తగూడ మండలం రాంపురం సర్పంచ్ ఈసం స్వామి, కంచర్ల శ్రీనివాసచారిలు శనివారం బీఆర్ఎస్‌లో చేరి తిరిగి ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ జాతీ య నేత ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు ఎన్ని కుట్రలు కుతంత్రాలు పన్నిన ఎన్ని ప్రలోభాలు పెట్టిన నా నుండి నా కుటుంబ సభ్యులను వేరు చేయలేరని అన్నారు. ములుగు నియోజక వర్గ ప్రజలే నా కుటుంబం వారికి సేవ చెయ్యడం తప్పా మీలాగా నేను పేదలను పిడించ లేదని, ప్రజలను ఇబ్బందులు పెట్టలేదని, ములు గు నియోజక వర్గ ప్రజలతో నాకు కుటుంబ బం ధం ఉందని బీఆర్ఎస్ నాయకులకు ప్రజలతో ఓట్ల బంధం ఉందని నాకు ప్రజా బలం ఉందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్,జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ రూపు సింగ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకర బోయిన మొగిలి,మాజీ జెడ్పీటీసీ కరోజు రమేష్, వైస్ ఎంపీపీ కాడబోయిన జంపయ్యా, ఉప సర్పంచ్ మిరియాల ఐలయ్య, కాయితోజు ఉపేంద్ర చారి, సత్యనారాయణ, జలెందర్, ప్రభాకర్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఎన్నికల సమన్వయ కమిటీలోకి వీర్ల వెంకన్న



నవతెలంగాణ -ములుగు

ములుగు నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యులుగా వీర్ల వెంకన్నను (కోళ్ల) నియమిస్తున్నట్లు ములుగు నియోజకవర్గ బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. ఆదివారం ఉదయం కేటీఆర్ సమక్షంలో కోళ్ల వెంకన్న పార్టీలో చేరారు. అనంతరం ఈ నిర్ణయాన్ని వెల్లడించారు. పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి విజయానికి కృషి చేయాలని శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. తనను కమిటీలోకి తీసుకున్నందుకు వెంకన్న కృతజ్ఞతలు తెలిపారు. తనపై పెట్టిన నమ్మకాన్ని నిలబెడతానని, భారీ మెజారిటీతో నాగజ్యోతిని గెలిపించేందుకు శాయశక్తుల కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు.

ఎస్సీ మాల కుల సంఘం కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-గణపురం

మండలం లోని చెల్పూర్ గ్రామంలో ఎస్సీ మాల కూల సంఘం పెద్దమనుషులుగా పైడిమల్ల దేవేందర్, చెన్నూరి.మధూకర్, లను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కుల సంఘం సభ్యులు దేవరకొండ శంకర్, మొగిలి, కిరణ్, బుదుతుల శంకర్, ఎంపెల్లి శంకర్, జూకంటి సాయి, మధు, ఆర్ల.శంకర్, శివకుమార్, నక్క రాజశేఖర్, పైడిమల్ల.కుమార్, భద్రయ్య, రమేష్, పక్కన.శంకర్, క్రాంతి, చెన్నూరి రాజయ్య రమేష్, మధూకర్ (పెద్ద), బోడ తిరుపతి, పున్నం, రాజేందర్, జక్కు శ్రీనివాస్ ఎన్నమల్ల సంపత్, నవీన్, బమండ్లపల్లి కుమార్, గూడపు సుధాకర్, ముద్దమల్ల సారయ్య దండు సుమన్, జనచైతన్య యూత్ యువకులు కినర్ల శంకర్, ఎంపెల్లి భద్రయ్య, గాత్తర్, శంకర్, విజ్ఞాన్ యూత్ యువకులు చెన్నూరి రంజిత్ (పెద్ద) శ్రీనాథ్, ప్రశాంత్, పైడిమల్ల కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆకాంక్షలకు అద్దంపట్టేలా మేనిఫెస్టో

- సంక్షేమంలో కేసీఆర్ పాలన స్వర్ణయుగం
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి



నవతెలంగాణ- ములుగు

సంక్షేమంలో కేసీఆర్ పాలన స్వర్ణయుగమని, ఇలాంటి పథకాలు దేశంలో మరెక్కడా లేవని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. ఆదివారం ఆమె విలేకర్లతో మాట్లాడారు. సబ్బండ వర్గాలకు కొండంత అండ కల్పించేలా మేనిఫెస్టో ఉందన్నారు. ప్రస్తుతం కొనసా గిస్తున్న పలు పథకాల పరిధిని పెంచేలా, లబ్దిదా రులకు మరింత మేలు జరిగేలా పలు అంశాలను మేనిఫెస్టోలో పొందుపర్చడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సంపదను పెంచుతూ ప్రజలకు పంచుతున్నామని, ప్రస్తుత పథకాలను అన్నింటిని కొన సాగిస్తూనే, తాజా మేనిఫెస్టోలో అన్ని అంశాలను అమలు చేస్తామని సీయం కేసీఆర్ ప్రకటించడం గొప్ప విషయమన్నారు. రైతుబంధు, రుణమాఫీ, రైతు బీమా పథకాలతో రైతులందరూ బీఆర్ఎస్ వెంటే ఉన్నారని, రైతుబంధు మరోసారి పెంచుతామని హామినివ్వడం గొప్ప నిర్ణయమని పేర్కొన్నారు. దీని వల్ల రైతులకు మరింత మేలు జరుగుతుందని, రైతులను నుంచి మంచి స్పందన వస్తుందని కేసీఆర్ కే తమ మద్దతు అని చెబుతున్నారని వివరించారు. ఆసరా పింఛన్ల పెంపుతో అన్ని వర్గాల్లోని ప్రజల్లో కతజ్ఞత భావం ఏర్పడుతుందని, ఏ ఆధారం లేని వారికి ఆసరా దొరికిందని, కొత్త హామీతో బతుకుపై మరింత భరోసా పెరుగుతుందని వెల్లడించారు. కేసీఆర్ బీమా ప్రతీ ఇంటికి ధీమా, రైతుబంధు పెంపు, ఆసరా పింఛన్ల పెంపు, కేసీఆర్ ఆరోగ్య రక్ష, ఆరోగ్య శ్రీ గరిష్ట పరిమితి రూ.15 లక్షలకు పెంపు, సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా పేద మహిళలకు రూ. 3 వేల భతి, పేదలతో పాటు జర్నలిస్ట్ రూ. 400కే రాయితి సిలిండర్, అగ్రవర్ణ కులాల కోసం ప్రతీ నియోజకవర్గానికో గురుకులం, మహిళ స్వశక్తి గ్రూప్ లకు స్వంత భవనంతో పాటు ఇప్పుడున్న సంక్షేమ పథకాలను కొనసాగించడం లాంటి తదితర హామీలివ్వడం తెలంగాణ ప్రజల పట్ల సీఎం కేసీఆర్ చిత్త శుద్ధికి నిదర్శనమని అన్నారు. సీఎం కేసీఆర్ పదేళ్ల పాలనలో చేపట్టిన పథకాలకు ఎన్నో ప్రశంసలు వచ్చాయని, ప్రజలంతా ఆలోచించి ఓటేసి మూడవసారి బీఆర్ఎస్‌ను ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేసారు.

డాక్టర్ నవీన్‌కు సన్మానం



నవతెలంగాణ-మహదేవపూర్

జిల్లా కేంద్రంలోని వంద పడకల ఆస్పత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ నవీన్‌ను ఆదివారం ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో సన్మానించి ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటాన్ని బహుమతిగా ఇచ్చారు. అనంతరం అయిలి మారుతి మాట్లాడుతూ జిల్లాలోని వివిధ గ్రామాల నుండ వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. హాస్పటల్ కు మా ఫౌండేషన్ ద్వారా సహాయక సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాంభరాతి పోషణ గారు, జిల్లా ప్రధాన కార్యదర్శి బల్ల శ్రావణ్, యూత్ ఇంచార్జ్, చింతకింది రాజు, మస్కరాజు, నేన్నెల రాకేష్, బల్ల సంపత్ తదితర సభ్యులు పాల్గొన్నారు.



కొలువుదీరిన దుర్గాదేవి

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్. ధర్మ రావు పట. సీతారాంపురం. గ్రామ ఎస్సీ కాలనీలో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు లో ఆదివారం కొలువుదీరాయి. చీఫ్ ఇంజనీర్ ముస్త్యాల సిద్దయ్య. లంక వసంత రాజేశ్వరరావు, ఉమా మహేశ్వర సేవాసమితి ఆలయ కమిటీ అధ్యక్షుడు ఆకుల సుభాష్ ఆధ్వర్యంలో కొలువుదీరింది. ఈ ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

జీపీ కార్మికులకు జీతాల్లేవ్...

ఆరు నెలలుగా అందని వైనం

పండగ పూట పస్తులేనా...

నవతెలంగాణ-మంగపేట



పల్లెల్లో పరిశుభ్రత వారి భాధ్యతే, పల్లె ప్రజల గొంతులు తడవాలంటే వారు పనిచేసి తీరాల్సిందే, తెల్ల వారగానే మెరిసే రోడ్లు కనిపిస్తున్నాయంటే వారి కాయ కష్టమే, చివరకు ఓ వీధి కుక్క చచ్చినా, ఓ అనాధ మాన వుడు మరణించినా అంతిమ సంస్కారాలకు వారే దిక్కు. చేసే పని ఏమిటనేది కాదు మనం చేసే పని పది మందికి మేలు చేస్తుంది కదా అని పైకమాశించక పనే పరమా వధిగా తమ కింకర్తవ్యాన్ని చేసుకుంటూ వెళ్లే పంచాయతీ కార్మికులు ఆరు నెలలుగా జీతాలు లేక దీన స్థితిలో బతు కులు వెల్లదీస్తున్నారు. ఈ బతుకమ్మ పండగ వేళా మైదానాలను శుభ్రం చేసి, రంగు రంగుల విద్యుత్ దీపాలను అలకంరించే ఆ జీపి కార్మికుల బతుకుల్లో బతుకమ్మ సంబరాలు కానరావడం లేదు పండగ పూట కూడా పస్తులు తప్పవనే దీనత్వం మాత్రమే కనిపిస్తున్న జీపి కార్మికులు వారి సమస్యలను నవ తెలంగాణతో వెళ్లబో సుకున్నారు. వివరాల్లోకి వెళితే మండల కేంద్రమైన మంగపేట పంచాయతీ కార్యాలయంలో 12 మంది జీపి కార్మికులు విధులు నిర్వర్తిస్తున్నారు. కాగా వీరికి పంచా యతీ అధికారి నుండి ఏనాడు సకాలంలో జీతాలు అందక పోవడంతో కుటుంబాన్ని సాకడానికి నానా పాట్లు పడుతు న్నారు. గత సెప్టెంబర్ నెల వరకు మంగపేట పంచాయతీ కార్యదర్శిగా పని చేసిన హీరునాయక్ వీరికి జీతాలు చెయ్యడంలో అలసత్వం వహించడం మూలంగా 2023 ఏప్రిల్ నెల నుండి నేటి వరకు అనగా సుమారు ఆరు నెలలు జీతాలు రాలేదు. ఈ విషయం పలుమార్లు ఉన్నత స్థాయి అధికారులకు ప్రశ్నించిన అప్పుడు వస్తాయి, ఇప్పుడు వస్తాయి అని చెప్పే వారేగాని తమ సమస్యను పట్టిం చుకునే వారు లేరని వాపోతున్నారు. ధరలు విపరీతంగా పెరిగిన ఈ కాలంలో ఆరు నెలలుగా జీతాలు రాకపోతే ఎలా బ్రతికేదని తమ బాధను వ్యక్తం చేస్తున్నారు. జీతాలు ఇవ్వక పోయిన గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులు చేస్తున్నామని తెలిపారు. జ్వరాల భారిన పడ్డ కనీసం వైద్యం చేసుకుందామంటే చేతిలో చిల్లి గవ్వ కూడా లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు జీతాలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

కూలి పనులు నయం : లంజపల్లి వెంకటేశ్వర్లు



చేసిన పనికి జీతాలు రాని గ్రామ పంచాయతీ కార్మికుడిగా పని చేయడం కంటే రోజు వారి కూలి పనికి వెళ్లడం నయమనిపిస్తుంది. నా భార్యకు ఆరోగ్యం బాగోలేక ఆసుపత్రుల చుట్టూ తిరిగితే 50000 వేల రూపాయల ఖర్చు అయ్యింది. ఆరు నెలలుగా జీతాలు లేక పోవడంతో బయట వడ్డీలకు అప్పులు తెచ్చి ఆసుపత్రికి పెట్టిన. వచ్చే జీతం వడ్డీలకు సరిపోయేలా ఉంది. పై అధికారులు గ్రామాల్లో మేం చేస్తున్న శ్రమను గుర్తించి మా జీతాలు మాకు అందేలా చర్యలు తీసుకోవాలి.

నెలనెలా జీతాలు అందేలా చూడాలి : పెందోట నర్సింహమూర్తి , పంప్ ఆపరేటర్



నెల నెల జీతాలు అందేలా చూడాలి. మూడు నెలల కు, ఆరు నెలలకు ఒక సారి జీతాలు ఇస్తే అవసరాలకు డబ్బులు అందక అప్పుల పాలవుతున్నాం. జీతం అందక పోయిన పని చేస్తున్నాము. మా మనస్సును అంగీరక రించకపోయిన గ్రామ ప్రజల కోసం కష్ట పడుతున్నాం. ఈ పండగకు పస్తులు తప్పేలా మా జీతాలు ఇప్పించాలి.

వారం రోజుల్లో అందజేస్తాం : ఎంపిఓ మమత

మంగపేట పంచాయతీ కార్మికులకు జీతాలు అందని మాట వాస్తవమే. నేను ఈ మధ్యనే బదిలీపై మంగపేట ఎంపిఓగా విధుల్లో చేరాను. జీపి కార్మికులు వారి సమస్యను నా దష్టికి తీసుకువచ్చారు. ఒక వారం రోజుల్లో వారి జీతాలు వారికి అందిసాం.

సంక్షిప్త వార్తలు.....



బాధిత కార్యకర్తలకు ఎమ్మెల్యే సీతక్క పరామర్శ

నవతెలంగాణ- ములుగు

ములుగు మండల పందికుంట గ్రామానికి చెందిన పత్తిపాక కుమార్, కమ్మలపల్లి గ్రామానికి చెందిన అమ్మ కొమురయ్య గత కొద్దిరోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతున్నందున వారిని ఏఐసీసీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి , మ్మెల్యే దనసరి సీతక్క ఆదివారం వారిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. వారికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల జిల్లా నాయకులు, మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, యూత్ నాయకులు, మహిళా నాయకురాల్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి సీతక్క పరామర్శ

నవతెలంగాణ-మంగపేట

కాంగ్రెస్ జిల్లా ప్రచార శాఖ కార్యదర్శి, సింగిల్ విండో డైరెక్టర్ కోడం బాలకష్ణ మాతమూర్తి మరణించగా సీతక్క ఆదివారం రామనక్క పేట చేరుకుని వారి కుటుంబాన్ని పరామర్శించి మతురాలికి నివాళులు అర్పించారు. మతురాలి అంత్యక్రియల్లో సీతక్క స్వయంగా పాల్గొన్నారు.అనంతరం ఆమె మాట్లాడుతూ ములుగు నియోజకవర్గంలోని ప్రతి కుటుంబం తనదేనని అన్నారు. పార్టీలకు అతీతంగా తన సేవలను ప్రజలకు అందిస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు మైల జయరాంరెడ్డి, నాయకులు అయ్యోరి యానయ్య, చాద మల్లయ్య నియోజకవర్గ నాయకులు, జిల్లా నాయకులు,మండల నాయకులు,అన్ని అనుబంధ సంఘాల నాయకులు, సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మృతుడి కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రానికి చెందిన తాళ్లపల్లి కష్ణ స్వామి గౌడ్ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుంబానికి ఆదివారం వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో చేయూతనందించారు.



కాంగ్రెస్ నాయకుల ఆర్థిక సాయం

నవతెలంగాణ -మహాముత్తారం

మహా ముత్తారం మండలం జిలపల్లి గ్రామంలో ఇటీవల మతి చెందిన చిడం మల్లయ్య కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు పరామర్శించి ఆర్థిక సాయం చేశారు. ఆదివారం ఏఐసీసీ కార్యదర్శి మాజీ మంత్రివర్యులు మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ మండల అధ్యక్షులు పక్కన సడవలి ఆధ్వర్యంలో చనిపోయిన చీడం మల్లయ్య కుటుంబానికి వారి కుటుం బానికి పరామర్శించి ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. కాంగ్రెస్ పార్టీ మీ కుటుంబానికి అండగా ఉంటుందని, రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పీసీసీ బెల్లంకొండ కిష్టయ్య, ఎస్టీ సెల్ అధ్యక్షుడు అనుప వెంకటయ్య, వార్డు మెంబర్ తడప్ల భాస్కర్, నాయకులు ముక్కెర రాజయ్య,యూత్ కాంగ్రెస్ చిడం రమేష్, కండెల కిరణ్, మేడిపల్లి రాజు, మేడిపల్లి సాంబ రాజు తదితరులు పాల్గొన్నారు.



ప్రజా ఆశీర్వాదంతో

మంథని ఎమ్మెల్యేగా పోటీ చేస్తా

- **బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చల్లా నారాయణరెడ్డి**

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రజా ఆశీర్వాదంతో మంథని శాసనసభ బరిలో ఉంటూ ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని కాటారం పిఏసిఎస్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చల్లా నారా యణరెడ్డి అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చల్లా మాట్లాడారు 40 ఏళ్ళ రాజకీయ అనుభవం ఉన్న తాను కొన్ని రోజులుగా మంథని నియోజకవర్గ ప్రజలకు సేవకుడిగా సేవలందిస్తు,నిరుపేద కుటుంబాలకు ఆర్థికంగా సహాయం చేస్తే అధికారంలో ఉన్న ఇద్దరు నాయకులు తనకు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక కాటారం కొయ్యూర్ పోలిస్ స్టేషన్లో ఉప కేసులు పెట్టడం జరిగింది ఆవేదన వ్యక్తం చేశారు.ఎవరు ఎన్ని కుట్రలు చేసిన ప్రజలకు సేవలందిండం అగదన్నారు.అలాంటి వ్యక్తులు ప్రజలకు సేవలు చేయరు చేసేవారిపై అక్రమ కేసులు పెట్టడం సరికాదన్నారు.ప్రజల ఆశీర్వాదం తనకు ఉంది కాబట్టి మంథని అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తానన్నారు.ప్రజలు మార్పు కోరుకుంటున్నారు కాబట్టి తనకు ప్రజల మద్దతు ఉంటుందన్నారు. నియోజకవర్గ ప్రజలు చిన్నచిన్న పనుల కోసం ఇబ్బందులు పడుతున్నారని,ప్రజా సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కషి చేస్తానని, మేధావుల,కవుల,కళాకారుల,ఉద్యమ కారుల, ప్రజలు ఆశీర్వాదం తనపై ఉండాలని విజ్ఞప్తి చేశారు.

గతంలో ప్రకటించిన తేదీనే లాభాల వాటా చెల్లించాలి

- **టీఎస్ యుఎస్ రాష్ట కన్వీనర్ కామెర గట్టయ్య**

నవతెలంగాణ -కోల్‌బెల్ట్



గతంలో ప్రకటించినట్లు ఈనెల 16న సింగరేణి ఉద్యోగులకు 32 శాతం లాభాల వాటా చెల్లిస్తామని యాజమాన్యం ప్రకటించిన విధం గానే నేడు చెల్లించాలని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కామెర గట్టయ్య డిమాండ్ చేశారు. ఆదివారం జయశంకర్ జిల్లా కేంద్రంలోని ఆ సంఘం కార్యాలయంలో నిర్వహిం చిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ ఎన్నికల కోడ్ పేరుతో బిఆర్ఎస్ పార్టీ, దాని అనుబంధ కార్మిక సంఘం టీబీజీకేఎస్ లు ఎన్నికల కోడ్ పేరుతో డ్రామాలాడుతున్నాయని, దానికి తోడు సింగరేణి యాజమాన్యం అత్యు త్సాహం ప్రదర్శిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల కోడ్ రాకముందే ప్రకటించిన దానికి అభ్యంతరం ఎలా ఉంటుందని, అదేమీ ప్రభుత్వ సొమ్ము కాదు, సింగరేణి కార్మికులు కష్టం చేసి సంపాదించిన సొమ్ముకు లేనిపోని ఆంక్షలు ఏంటని ప్రశ్నించారు. సార్వత్రిక ఎన్నికల కోడ్ ప్రకటించక ముందే ప్రకటించిన లాభాల వాటాను ఎన్నికల తర్వాత ఇస్తామని ప్రకటించడం దుర్మార్గమని ఆయన మండిపడ్డారు.16వ తేదీన లాభాల వాటా డబ్బులు వస్తున్నాయని ఎంతో మంది కార్మికులు గంపెడంత ఆశలతో ఎదురు చూస్తున్నారన్నారు. లాభాల వాట ఇవ్వకూడదని ఎన్నికల కమిషన్ పంపిన లేఖను బయట పెట్టాలన్నారు. బిఆర్ఎస్ , టీబీజీకేఎస్ లు క్రమేణా బలహీన పడుతున్న క్రమంలో సింగరేణి యాజమాన్యం వాటికి కొమ్ముకాస్తున్నదని కార్మికులకు, ప్రజలకు అర్థమవుతున్న విషయాన్ని వారు గ్రహించడం లేదని అన్నారు. అనుకున్న విధంగా తక్షణమే లాభాల వాటా ఇవ్వని ఎడల కోల్‌బెల్ట్ వ్యాప్తంగా సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నుండి చేపట్టబోయే ఆందోళన కార్యక్రమాలకు సింగరేణి యాజమాన్యమే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు దాసరి జనార్ధన్, నామాల శ్రీనివాస్, కాసర్ల ప్రసాద్ రెడ్డి, రాళ్ల బండి బాబు, ఈ. శ్రీధర్,కే. లింగయ్య, జయశంకర్, ఈ. రవి, కే మధుకర్,చందు, సాజిత్, సిహెచ్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మేనిఫెస్టోతో బీఆర్ఎస్ సెంచరీ ఫిక్సైంది...

- **తెలంగాణ రెడ్కో చైర్మన్ వై సతీష్ రెడ్డి**

నవతెలంగాణ - ములుగు



బీఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్ ప్రకటించిన మేనిఫెస్టో అద్భుతంగా ఉందని, మేనిఫెస్టోతో ఈసారి బీఆర్ఎస్‌కు రాష్ట్రంలో వందసీట్లకు పైగా రావడం పక్కా అని తెలంగాణ రాష్ట్ర రెడ్ కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి ధీమా వ్యక్తంచేశారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మొదటి ప్రభుత్వంలో కాళేశ్వరం, రెండో ప్రభుత్వంలో పాలమూరు... రాష్ట్రంలో రెండు ప్రాంతాల్లో కీలకమైన ప్రాజెక్టులను పూర్తి చేశారని ఇప్పటి వరకు పెద్దఎత్తున నిధులు వాటికి ఖర్చు చేయాల్సి వచ్చిందన్నారు. ఇకపై పూర్తిగా నిధులన్నీ అభివృద్ధి సంక్షేమానికి కేటాయించేలా కేసీఆర్ ప్రణాళికలు రూపొందించారని ఆయన అన్నారు. కేసీఆర్ అంటే మాట మీద నిలబడే నాయకుడు, చెప్పిన మాట చేసి తీరుతాడు, చెప్పనివి కూడా చేస్తాడని ప్రజలకు నమ్మకం ఉందన్నారు. ఆ నమ్మకాన్ని నిజం చేస్తూ ఇప్పటి వరకు 9 ఏళ్లలో అనేక సంక్షే మ కార్యక్రమాలు అమ లు చేశారన్నా రని, అన్ని వర్గాలను ఆదరించా రన్నారు. ఇప్పుడు అవి మరింత ముందుకు వెళ్తాయన్నారు. 9 ఏళ్ల బీఆర్ఎస్ సుభిక్ష పాలనలాగానే ఈ మేనిఫెస్టో కూడా సుభిక్షంగా సమ్మిళితంగా సర్వజనహితంగా ఉందన్నారు. అధికారదాహంతో కొన్ని పార్టీలు ఇష్టమొచ్చి నట్టుగా.. లెక్కాపత్రం లేకుండా ఇస్తున్న హామీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. సంక్షేమం అంటే అగ్రాస్ పాట కాదనే విషయం ప్రజలకు కూడా తెలుసునని అన్నారు. కేసీఆర్ ప్రజల మనసును, అవసరాలను అర్థం చేసుకుని మేనిఫెస్టో రూపొందించారన్నారు. సంక్షేమంలో ఇప్పటికే దేశానికి రోల్ మోడల్ గా ఉన్న తెలంగాణ.. రాబోయే రోజుల్లో తన రికార్డును తానే బ్రేక్ చేయొబోతోందని సతీష్ రెడ్డి అన్నారు. అద్భుతమైన మేనిఫెస్టోను ప్రకటించిన కేసీఆర్ కి ధన్యవాదాలు, ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

బీఆర్ఎస్ మేనిఫెస్టో పై

ఉద్యమకారుల గుస్సా

- **మేనిఫెస్టో కాంగ్రెస్ పార్టీ చేర్చడం హర్షించదగ్గ విషయం అంటున్న ఉద్యమకారులు**

నవతెలంగాణ - ములుగు

ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించిన మేనిఫెస్టో లో ఉద్యమకారుల ప్రస్తావన లేకపోవడం పై వారు గుర్రు గా ఉన్నారు. ఉద్యమ కాలం నుండి కష్టపడి పని చేసి ఏమీ ఆశించకుండా ఆర్థికంగా కుటుంబ పరంగా నష్టపోయినా,వారు రెండు సార్లు అధికారం రావడంలో కీలకంగా ఉన్నా వారిని పట్టించుకోలేదు సరి కదా.. ఈ సారి మేనిఫెస్టో లో వారి కోసం ఏదైనా చేస్తారేమోనని ఆశించారు.. ఏదీ లేకపోవడం తో తీవ్ర అసంతృప్తి తో ఉన్నట్టు తెలుస్తోంది.. ఒక వైపు కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు గుర్తింపు ఇచ్చి 250 గజాల స్థలం ఇచ్చి పెన్షన్ కూడా ఇస్తామని ప్రకటించింది.. బీజేపీ కూడా సానుకూలంగా ఉన్నట్టు తెలుస్తుంది.. ఇక కోదండరాం, బిఎస్పి పార్టీ కూడా ఉద్యమకారులకు అనుకూలంగా ఉన్నారు.. నర్సంపేట ఎంఎల్ఏ పెద్ది సుదర్శన్ రెడ్డి ఉద్యమ కారుల సమస్య ను అసెంబ్లీ లో ప్రస్తావించి వీరికి ఏదైనా చేయాలని కోరారు.ఎన్నోసార్లు కలిసి విన్నవించినా కెసిఆర్ గుర్తించకపోవడంతో ఉద్యమకారులు అయోమయంలో ఉన్నట్టు తెలుస్తోంది. వీరు బిఆర్ఎస్ కు ఏ మాత్రం సహకరిస్తారో వేచి చూడాల్సిందే.

యువతతో శ్రీధర్ బాబు సమావేశం

నవతెలంగాణ -మహాముత్తారం

మంథిని నియోజక వర్గ యువత హైదరాబాద్ లోనీ యూసుఫ్ గూడాలో ఉంటున్న మంథని నియోజకవర్గ ప్రాంత యువతతో ఏఐసీసీ సెక్రెటరీ మాజి మంత్రి ఎమ్మెల్యే శ్రీధర్ బాబు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అలిసిపోయిన నిరుద్యోగులకు మీ అమూల్యమైన ఓటు కాంగ్రెస్ పార్టీకి వేసి భారీ మెజారిటీతో గెలిపిస్తే మీకు హైదరాబాదులో అన్ని సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. దానికి యువత హామీ ఇవ్వడం జరిగింది.

ఇంటి నుంచే ఓటు !

- **వయో వృద్ధులు, దివ్యాంగులకు అవకాశం**
- **పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగం**
- **ఫారం 12డి అందజేత**
- **నవంబర్ 7 వరకు గడువు**

నవతెలంగాణ-మల్హర్‌రావు

వచ్చేనెల 30న నిర్వహించనున్న అసెంబ్లీ ఎన్నికల్లో వందశాతం పోలింగ్ నమోదు లక్ష్యంగా కేంద్ర ఎన్నికల సంఘం చర్యలు చేపట్టనున్నట్లుగా తెలిసింది.ఇందులో భాగంగా దివ్యా%శీ%గులు,80 ఏళ్ళు పైబడిన వద్దులు ఇంటి వద్దనే ఓటుహక్కు వినియోగించుకునే అవకాశం కల్పిస్తోంది.ఇటీవల జరిగిన కర్ణాటక ఎన్నికల్లో ఈ విధానం విజయవంతం కావడంతో రాష్ట్రంలోనూ అమలుకు ఎన్నికల కమిషన్ చర్యలు చేపడుతున్నట్లుగా తెలుస్తోంది. ఈ 4న ఈసి ప్రకటించిన ఓటర్ల తుది జాబితా ప్రకారం మంథని నియోజకవర్గంలో 2,30,306 మంది ఓటర్లు ఉన్నారు.ఇందులో వయో వద్ధులు 2,167, దివ్యాంగులు 18,278 మంది ఉన్నారు. ఇలాంటి వారు తమ ఇంటి వద్దనే తమ ఓటుహక్కు వినియోగించుకునేలా అధికారులు చర్యలు చేపడుతున్నారు.ఈ మేరకు ఆసక్తి చూపేవారీ నుంచి దరఖాస్తులు స్వీకరిస్తారు.వాటి ప్రకారం పోస్టల్ బ్యాలెట్ విధానంలో ఎన్నికలకు ఒకరోజు ముందుగానే అధికారులు వారి ఇంటికి వెళ్లి ఓటు వెయిస్తారు. దీంతో వయో వద్దులు,దివ్యాంగులు పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఇబ్బందులు దూరం కానున్నాయి.

ఫారం 12డి అందజేసిన వారికే...

ఓటరు జాబితాలో పెరు కలిగిన 80 ఏళ్ళు పైబడిన వయోవద్ధులతో పాటు 40 శాతంకు మించి వైకల్యం కలిగిన దివ్యాంగులు ఇంటి వద్ద నుంచే ఓటు హక్కు వినియోగించుకోవచ్చు. ఇందుకోసం సంబంధించిన బిఎల్ఓల వద్ద 12డి పారంలో తమ పూర్తి వివరాలు నమోదు చేసి నవంబర్ 7వ తేదీలోపు బిఎల్ఓలకు అందజేయాలి.ఇలా అందజేసిన వారికే ఇంటి నుంచి ఓటు వేసే అవకాశం కల్పిస్తారు. ఈ వివరాలను బిఎల్ఓలు సంబంధిత రిటర్నింగ్ అధికారులకు అందజేస్తారు.వీటి ఆధారంగా వయో వద్దులు,దివ్యాంగులు ఇంటి వద్దనే ఓటు వేసేలా చర్యలు చేపడతారు.ఒకవేళ ఎవరైనా పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటుహక్కు వినియోగించుకుం టానని చెబితే వారికి పారం12 ఇవ్వరు. అలాంటి వారు నేరుగా పోలింగ్ కేంద్రాలకు వెళ్లి వినియోగించుకోవచ్చు.



రహస్యంగా బ్యాలెట్ ఓటు..

పారం12డి ద్వారా ఇంటి నుంచి ఓటు వేసేందుకు దరఖాస్తు చేసుకుంటారో వారి వద్దకు అధికారులు ముందే రోజే ప్రత్యేక మొబైల్ వ్యాన్ లో చేరుకుంటారు.ఇందులో ఇద్దరు పోలింగ్ అధికారులు, ఓ వీడియో గ్రాఫర్, ఒక కానిస్టేబుల్ ఉంటారు. ఎన్నికల అధికారులు నిర్దేశించిన పోలింగ్ కంపార్టుమెంట్ లో ఒకరు రహస్యంగా ఓటరు వినియోగించుకునే బ్యాలెట్ బాక్స్ లో వేయాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ అంతా వీడియో ద్వారా చిత్రీకరిస్తారు. ఈ విధానంతో పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఇబ్బందులు దూరం కావడంతో పాటు ఓటింగ్ శాతం పెరగనుంది.